

మా కలం.. మీ వజ్రాయుధం..

APTEL 2022 / 16169

# టుడే పల్లె సాక్షి

తెలుగు దిన పత్రిక

pallesakshi2022@gmail.com

youtub : pallesakshi news








PUBLISHED FROM : AMARAVATHI, VIJAYAWADA, HYD, KURNOOL, NANDYALA, KADAPA, ANANTAPUR, CHITOOR, ALL DISTRICTS IN ANDHRA PRADESH & TELANGANA

కర్నూలు : ఎడిటర్ : వి.లింగమూర్తి | సంపుటి : 4 సంచిక : 41 | పేజీలు : 8 | వెల రూ.4/- | email : pallesakshi2022@gmail.com | మంగళవారం 08-07-2025


## ఆ విద్యార్థుల విషయంలో జగన్ నిర్లక్ష్యం వహించారు..

# మీరైనా పట్టించుకోండి

**వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఆర్ట్స్ యూనివర్సిటీలో విద్యార్థులు చేపట్టిన ఆందోళనకు ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మద్దతు**

- విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం
- ఒక్కో విద్యార్థి రూ.15లక్షల మేర ఖర్చు పెట్టి చదివారు
- ఐదేళ్ల కోర్సు పూర్తి చేసుకోబోతున్నారు
- ఇలాంటి సమయంలో వాలిడేటెడ్ సర్టిఫికెట్ వస్తుందో లేదో తెలియదు
- ఇది చాలా బాధాకరం... 2020లో యూనివర్సిటీని స్థాపించారు..
- అప్పుడు కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అనుమతి ఇవ్వలేదు
- తొలి బ్యాచ్‌లో చేరికలకు ప్రభుత్వం మభ్యపెట్టింది
- ఇప్పటి వరకు తొలి బ్యాచ్ ఎన్‌రోల్‌మెంట్ కాలేదు
- ఇలా ఎలా విద్యార్థుల జీవితాలను ఫణంగా పెట్టారు
- ఇది జగన్ మోహన్‌రెడ్డి, ఎంపీ అవినాశ్‌రెడ్డి నిర్లక్ష్యం
- ఇక్కడ అనుమతులు లేవని తెలిసి ఎందుకు మౌనంగా ఉన్నారు?
- అధికారంలో ఉన్నప్పుడు అనుమతుల కోసం ఎందుకు ప్రయత్నాలు చేయలేదు?
- ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది
- గత ప్రభుత్వం చేసిన తప్పును సరిదిద్దాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వానికి లేదా?
- ఏడాదిగా సీవోఏ అనుమతులు కావాలని విద్యార్థులు పోరాటం చేస్తున్నారు
- ఆర్కిటెక్చర్ విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి : వైఎస్ షర్మిల

2లో





ఆ విద్యార్థుల విషయంలో జగన్, అవినాశ్‌రెడ్డి నిర్లక్ష్యం వహించారు

**వైఎస్సార్ కడప:** వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఆర్ట్స్ యూనివర్సిటీలో విద్యార్థులు చేపట్టిన ఆందోళనకు ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మద్దతు తెలిపారు. సీవోఏ (కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్) అనుమతులు లేకుండా విద్యార్థులను ఎలా తీసుకున్నారని వర్సిటీ యాజమాన్యాన్ని ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. "ఒక్కో విద్యార్థి రూ.15లక్షల మేర ఖర్చు పెట్టి చదివారు. ఐదేళ్ల కోర్సు పూర్తి చేసుకోబోతున్నారు. ఇలాంటి సమయంలో వాలిడేటెడ్ సర్టిఫికెట్ వస్తుందో లేదో తెలియదు. ఇది చాలా బాధాకరం.



### పాండవుల మెట్ట వద్ద పాలు పొంగిస్తుండగా...

## ఆకాశంలో అద్భుత దృశ్యం

**తూర్పుగోదావరి జిల్లా కాపవరం గ్రామంలో పాండవుల మెట్ట వద్ద స్వామివారికి పాలాభిషేకం సందర్భంగా ఆకాశంలో వలయాకార మేఘాలు కనిపించాయి. ఈ దృశ్యాన్ని స్థానికులు వీడియో తీసి షేర్ చేయడంతో వైరల్ అయింది. ఈ ఘటనను గ్రామస్థులు శుభ సూచకంగా భావిస్తున్నారు.**

తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం కాపవరం గ్రామంలోని పాండవుల మెట్ట వద్ద స్వామివారికి పాలాభిషేకం జరుగుతున్న వేళ... ఆకాశంలో ఏర్పడిన వలయాకార మేఘాలు స్థానికులను ఆశ్చర్యపర్చాయి. పాలాభిషేకం కోసం పాలు పొంగించే క్రమంలోనే ఆ దృశ్యం కనిపించిందని గ్రామస్తులు చెబుతున్నారు. ఆకాశంలో ఏర్పడిన ఆ వలయం తేలికపాటి మేఘాలుగా ఉండటంతో... అక్కడున్న యువకులు మొబైల్ ఫోన్లలో దృశ్యాన్ని రికార్డ్ చేసి సోషల్ మీడియాలో షేర్ చేశారు. వీడియో వైరల్ కావడంతో ఆ దృశ్యం చుట్టుపక్కల ప్రాంతాల్లో చర్చనీయాంశమైంది. ప్రతి ఏడాది రైతులు పాండవుల మెట్ట వద్ద స్వామివారికి పాలు పొంగించి.. పాడిపంటలు నైవేద్యంగా సమర్పించే ఆచారాన్ని పాటిస్తుంటారు. తమ ఇంటి పశువుల నుంచి తీసిన పాలు, నెయ్యితో స్వయంగా నైవేద్యాలు తయారు చేసి సమర్పించడం ఆనవాయితీ. ఈ సమయంలో ఇటువంటి దృశ్యం కనిపించడం తమ గ్రామానికి శుభ సూచకమని గ్రామస్థులు భావిస్తున్నారు. కాలక్రమంలో

..2వ పేజీలో



# వల్లభనేని వంశీకి మళ్లీ అస్వస్థత..

**హుటాహుటిన ఆసుపత్రికి తరలించిన కుటుంబసభ్యులు..**

**గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత వల్లభనేని వంశీ మళ్లీ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. సోమవారం వంశీ శ్వాస తీసుకోవడంలో తీవ్రమైన ఇబ్బందులు పడుతుండటంతో.. ఆయనను కుటుంబ సభ్యులు హుటాహుటిన విజయవాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వంశీ ఉదయం కోర్టుకు హాజరైన అనంతరం అస్వస్థతకు గురవడంతో కుటుంబ సభ్యులు ఆయన్ను ఆసుపత్రికి తరలించారు..**

2

గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత వల్లభనేని వంశీ మళ్లీ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. సోమవారం వంశీ శ్వాస తీసుకోవడంలో తీవ్రమైన ఇబ్బందులు పడుతుండటంతో.. ఆయనను కుటుంబ సభ్యులు హుటాహుటిన విజయవాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వంశీ ఉదయం కోర్టుకు హాజరైన అనంతరం అస్వస్థతకు గురవడంతో కుటుంబ సభ్యులు ఆయన్ను ఆసుపత్రికి తరలించారు.. ప్రస్తుతం వంశీకి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. అయితే, వల్లభనేని వంశీ ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉన్నట్లు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని.. కొన్ని రోజుల పాటు చికిత్స తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొంటున్నారు. దీనిపై అధికారికంగా వైద్యులు ప్రకటన విడుదల చేయాల్సి ఉంది. కాగా.. ఫిబ్రవరి 13న సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో వంశీ అరెస్ట్ అయ్యారు. ఆతర్వాత ఆయనపై గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి



# ఏపీలో వానలే వానలు

**అల్పపీడనం, ద్రోణి, పశ్చిమ గాలుల ప్రభావం**

**అల్పపీడనం, ద్రోణి, పశ్చిమ గాలుల ప్రభావం వల్ల ఉరుములు, బలమైన గాలులతో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ విభాగం తెలిపింది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు రాష్ట్రమంతటా ఉంటాయని వివరించింది.**

గంగా పరివాహక పశ్చిమ బెంగాల్, దాని పరిసర ప్రాంతాలలో ఏర్పడిన అల్పపీడనం ఇప్పుడు జూలై 07న ఉదయం 0830 గంటలకు నైరుతి గంగా పరివాహక పశ్చిమ బెంగాల్, దాని పరిసర ప్రాంతాలకు విస్తరించింది. దీని అనుబంధ ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 7.6 కి.మీ ఎత్తువరకు విస్తరించి ఎత్తుకు వెళ్ళేకొలది నైరుతి దిశగా వంగి ఉన్నది . ఈ అల్పపీడనం రాబోయే 2 రోజుల్లో జార్ఖండ్, ఉత్తర ఛత్తీస్‌గఢ్ మీదుగా పశ్చిమ-వాయువ్య దిశగా నెమ్మదిగా కదిలే అవకాశం ఉంది. ద్రోణి ఇప్పుడు దక్షిణ రాజస్థాన్ నుండి నైరుతి పరివాహక పశ్చిమ బెంగాల్, దాని పరిసర ప్రాంతాలలో ఉన్న ఉపరితల ఆవర్తనం వరకు మధ్య మధ్యప్రదేశ్, ఉత్తర ఛత్తీస్‌గఢ్, దక్షిణ జార్ఖండ్ మీదుగా సగటు సముద్ర మట్టానికి 3 .1 నుండి 7.6 కి.మీ ఎత్తువరకు విస్తరించి ఎత్తుకు వెళ్ళేకొలది దక్షిణ

..2వ పేజీలో

## వేగేశ్న ఆనందరాజు మృతిపై...

# చంద్రబాబు దిగ్భ్రాంతి



**ఫౌండేషన్ ద్వారా ఆయన అందించిన సేవలు మరవలేనివి**

- దేవాలయాల్లో మౌలికవసతుల కల్పనకు విశేష కృషి చేశారు
- దేవాలయాల్లో మౌలికవసతుల కల్పనకు విశేష కృషి చేశారు
- దేవాలయాల్లో అన్న ప్రసాద సత్రాలు, తాగునీటి ప్లాంట్లు ఏర్పాటు చేశారు
- సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల హృదయాల్లో మంచిపేరు తెచ్చుకున్నారు
- రూ.77 కోట్లతో తిరుమలలో అన్నదాన సత్రం...
- రూ.27 కోట్లతో నీటిశుద్ధి ప్లాంట్ ఏర్పాటు...

2లో



**అమరావతి:** రాజు వేగేశ్న ఫౌండేషన్ సంచాలకుడు వేగేశ్న ఆనందరాజు (67) మృతిపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఫౌండేషన్ ద్వారా ఆయన అందించిన సేవలు మరవలేనివన్నారు. దేవాలయాల్లో మౌలికవసతుల కల్పనకు విశేష కృషి చేశారని గుర్తు చేశారు. దేవాలయాల్లో అన్న ప్రసాద సత్రాలు, తాగునీటి ప్లాంట్లు ఏర్పాటు చేశారని, సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల హృదయాల్లో మంచిపేరు తెచ్చుకున్నారని అన్నారు. ఆనందరాజు మృతి తీరని లోటని చెబుతూ.. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన విశాఖపట్నంలోని పెదవాల్తేర్ డాక్టర్స్ కాలనీలో ఆదివారం తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఫౌండేషన్ నిర్వహణలో ఆనందరాజు కీలకంగా వ్యవహరిస్తూ.. దాని ద్వారా దేశంలోని వివిధ ఆలయాల్లో భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు రూ.కోట్లు వెచ్చించారు.

## ప్రపంచ వ్యాప్తంగా బంగారం ధర తగ్గుతున్నా..

# ఇండియాలో ఎందుకు పెరుగుతోంది?

**ఐసిఐసిఐ బ్యాంక్ నివేదిక ప్రకారం, 2025 ద్వితీయార్థంలో భారతదేశంలో బంగారం ధరలు గణనీయంగా పెరిగి, 10 గ్రాములకు రూ.లక్షకు చేరుకునే అవకాశం ఉంది. ప్రపంచవ్యాప్తంగా తగ్గుతున్న ధరల మధ్య, భారత రూపాయి విలువ తగ్గడం దేశీయ ధరల పెరుగుదలకు కారణం. బంగారం పెట్టుబడులకు డిమాండ్ బలంగా ఉండటం, %జుఖీ% ఇన్‌ఫ్లో పెరగడం ఈ అంచనాకు కారణాలు.**

2025 ద్వితీయార్థంలో ఇండియాలో బంగారం ధరలు గణనీయంగా పెరుగుతాయని, పది గ్రాములకు రూ.లక్షకు చేరుకునే అవకాశం ఉందని ఐసిఐసిఐ బ్యాంక్ గ్లోబల్ మార్కెట్స్ ఇటీవలి నివేదిక తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా బంగారం ధరలు తగ్గుతున్న ధోరణి ఉన్నప్పటికీ జూన్‌లో దేశీయ ధరలు 0.6 శాతం పెరిగాయి, దీనికి కారణం భారత రూపాయి విలువ 0.2 శాతం తగ్గడమే. "స్థానిక బంగారం ధరలు స్వల్పకాలిక శ్రేణి పది గ్రాములకు రూ.96,500 నుండి రూ. 98,500 నుండి రూ.98,500 నుండి రూ.98,000 వరకు పది గ్రాములకు రూ.100,000 వరకు కదులుతూ వర్తకం కొనసాగుతుందని, 2025 ద్వితీయార్థం నాటికి పది గ్రాములకు రూ.1,00,000 వరకు పెరిగే అవకాశం ఉంది." అని నివేదిక పేర్కొంది. బంగారం దిగుమతులు తగ్గుముఖం పట్టాయని, ఇది మే నెలలో 3.1 బిలియన్ డాలర్ల నుండి 2.5 బిలియన్ డాలర్లకు తగ్గిందని, ఇది పెరిగిన ధరల ప్రభావంతో డిమాండ్ తగ్గిందని సూచిస్తుంది. దీనికి విరుద్ధంగా భారతదేశంలో బంగారం



కోసం పెట్టుబడి డిమాండ్ బలంగా ఉంది. రెండు నెలల నిష్క్రమణల తర్వాత మే నెలలో నికర %జుఖీ% ఇన్‌ఫ్లో రూ.2.92 బిలియన్లు ఉండటం దీనికి నిదర్శనం. ఈ బలమైన పెట్టుబడి-సంబంధిత డిమాండ్, ఆభరణాల డిమాండ్ బలహీనంగా ఉన్నప్పటికీ, భారతీయులలో బంగారం ఒక ప్రసిద్ధ పెట్టుబడి ఎంపికగా ఉందని సూచిస్తుంది. పెట్టుబడి డిమాండ్ స్థితిస్థాపకత ఆర్థిక అనిశ్చితులు, కరెన్సీ హెచ్చుతగ్గులకు వ్యతిరేకంగా ఒక హెడ్జ్‌గా మెటల్ ఆకర్షణను సూచిస్తోంది. ప్రపంచ స్థాయిలో బంగారం ధరలు సాధారణంగా తగ్గినప్పటికీ బంగారంలో పెట్టుబడులకు డిమాండ్ బలంగా ఉందని, దీనికి %జుఖీ% ప్రవాహాలు పెరగడం మద్దతు ఇస్తుందని నివేదిక పేర్కొంది. జూన్ ప్రారంభంలో బంగారంలో %హ్రాణ=జుఖీ% ప్రవాహాలు 930 టన్నుల నుండి జూలై నాటికి 948 టన్నులకు పెరిగాయి. అదనంగా గత నెలలో ఊహాజనిత నికర లాంగ్ పొజిషన్లు సుమారు 13,000 లాట్‌లు పెరిగాయి. సంక్లిష్టమైన ప్రపంచ ఆర్థిక దృశ్యం మధ్య కూడా పెట్టుబడిదారులు భవిష్యత్తులో లాభాల కోసం బంగారంపై నమ్మకం పెట్టుకున్నట్లు ఈ పెరుగుదల సూచిస్తుంది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తగ్గడం, అంతర్జాతీయ వాణిజ్యంలో సానుకూల పరిణామాలు బంగారం ధర పెరుగుదలలో ఇటీవలి స్తబ్దతకు కారణమని నివేదిక పేర్కొంది. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం ఒక ముఖ్యమైన అంశం. ఇది మార్కెట్లలో రిస్క్ సెంటిమెంట్‌ను మెరుగుపరిచింది. అంతేకాకుండా అనేక దేశాలతో వాణిజ్య ఒప్పందాలను ఖరారు చేయడానికి అమెరికా కృషి చేస్తున్నందున వాణిజ్య యుద్ధ తీవ్రత తగ్గుతుందనే అంచనాలు ధరలను స్థిరీకరించడానికి దోహదపడ్డాయి.

## పాండవుల మెట్ట వద్ద పాలు పొంగిస్తుండగా

# ఆకాశంలో అద్భుత దృశ్యం

**(మొదటిపేజి తరువాయి)** పంటలు బాగా పండాలని, వర్షాలు పడాలని భగవంతుడిని ప్రార్థిస్తూ రైతులు పాలాభిషేకం నిర్వహించారని తెలిపారు.

# ఏపీలో వానలే వానలు

**(మొదటిపేజి తరువాయి)** దిశగా వంగి ఉన్నది. ఆంధ్రప్రదేశ్ మరియు యానాం మీదుగా దిగువ ట్రోపో ఆవరణములో పశ్చిమ గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు ఇప్పుడు తెలుసుకుందాం..



**ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ & యానాం :-** సోమవారం, మంగళవారం, బుధవారం :- తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు మరియు బలమైన గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది

**దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ : సోమవారం :-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది . మంగళవారం, బుధవారం :- తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. బలమైన గాలులు గంటకు 40-50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది.

**రాయలసీమ :-** సోమవారం, మంగళవారం, బుధవారం :- తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. బలమైన గాలులు గంటకు 40-50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది.

## వేగేశ్న ఆనందరాజు మృతిపై

# చంద్రబాబు దిగ్భ్రాంతి

**(మొదటిపేజి తరువాయి)** రూ.77 కోట్లతో తిరుమలలో అన్నదాన సత్రం, రూ.27 కోట్లతో నీటిశుద్ధి ప్లాంట్ ఏర్పాటు చేశారు. వాటి నిర్వహణకు ఏటా రూ.1.50 కోట్లు ఇస్తున్నారు.



శిర్డీలోనూ నీటి ప్లాంట్ ఏర్పాటు చేశారు. తిరుపతి, ద్వారకా తిరుమలలో ఆసుపత్రులు నిర్మించారు. ఆయన స్వస్థలమైన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గణపవరంలో ఆరు ఎకరాల స్థలం కొనుగోలు చేసి.. పేదలకు ఇళ్ల స్థలాలు అందించారు.

# వల్లభనేని వంశీకి మళ్లీ అస్వస్థత..

**(మొదటిపేజి తరువాయి)** కేసు సహా మొత్తం 11 కేసులు నమోదయ్యాయి. వంశీపై నమోదైన 11 కేసుల్లోనూ బెయిల్ మంజూరు కావడంతో వంశీ జైలు నుంచి విడుదలయ్యారు. అక్రమ మైనింగ్ కేసులో వంశీకి ఏపీ హైకోర్టు బెయిల్ ఇవ్వడంపై ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఇరువర్గాల వాదనలు విన్న సుప్రీం కోర్టు హైకోర్టు తీర్పును సమర్థిస్తూ బెయిల్ రద్దుకు నో చెప్పింది. నకిలీ ఇళ్ల పట్టాల కేసులో కూడా కోర్టు వంశీకి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. లక్ష నగదు, ఇద్దరు వ్యక్తుల షూరిటీతో పాటు వారానికి రెండు సార్లు పోలీస్ స్టేషన్‌కి రావాలనే కండీషన్‌తో బెయిల్ మంజూరు చేసింది.

## గోవిందా గోవింద.. ఇకపై సాయంత్రం

# అన్నప్రసాదంలోనూ వడ

**తిరుమల శ్రీ తరిగొండ వెంగమాంబ నిత్య అన్నప్రసాద కేంద్రంలో భక్తులకు వడలు ఇప్పుడు రెండు పూటలపాటు అందిస్తున్నారు. ఈ విధంగా ప్రతి రోజు 70,000 నుండి 75,000 వడలు అన్నప్రసాద కేంద్రంలో భక్తులకు అందుతున్నాయి. పూర్తి వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం పదండి..**

తిరుమలలోని శ్రీ తరిగొండ వెంగమాంబ నిత్య అన్నప్రసాద కేంద్రంలో భక్తులకు వడలు ఇప్పుడు రెండు పూటలపాటు అందిస్తున్నారు. జులై 7 నుండి సాయంత్రం సెషన్‌లో కూడా వడలను టీటీడీ భక్తులకు వడ్డిస్తోంది. మార్చి 6 నుంచి మధ్యాహ్న సమయంలో



అన్నప్రసాదంలో వడను ఇస్తున్నారు. ఇప్పుడు రాత్రి భోజన సమయంలో కూడా అందుబాటులోకి వచ్చింది. మార్చి 6 నుంచి రోజుకు 30,000 నుండి 35,000 వడలు మధ్యాహ్న భోజనంలో అందిస్తున్నారు. ఇప్పుడు సాయంత్రం భోజనంలో కూడా 35,000 వడలను భక్తులకు వడ్డిస్తున్నారు. ఈ విధంగా ప్రతి రోజు 70,000 నుండి 75,000 వడలు అన్నప్రసాద కేంద్రంలో భక్తులకు అందుతున్నాయి. సాయంత్రం వడ పంపిణీ కార్యక్రమాన్ని టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు స్వయంగా ప్రారంభించారు. అన్నప్రసాద భవనంలో స్వామి అమ్మవార్ల చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత.. టీటీడీ చైర్మన్ వడలను భక్తులకు వడ్డించారు. ఈ వడలను శనగపప్పు, పచ్చిమిర్చి, అల్లం, కరివేపాకు, కొత్తిమీర, పుదీనా, సోంపు వంటి పదార్థాలతో రుచికరంగా తయారు చేస్తున్నారు. ఈ కొత్త మార్పు ద్వారా, టీటీడీ ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు వడలను భక్తులకు వడ్డించనుంది. ఈ నిర్ణయంతో తిరుమలలో భక్తులకు నాణ్యతతో కూడిన, రుచికరమైన అన్నప్రసాదం అందించే లక్ష్యంతో టీటీడీ పని చేస్తోంది. అన్నప్రసాదం వడ రుచి గురించి భక్తుల నుంచి సంతృప్తికరమైన స్పందనలు వస్తున్నాయని టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు చెప్పారు. కొత్త పాలక మండలి ఏర్పడిన తర్వాత, భక్తులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించడంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. భోజన నాణ్యతను మెరుగుపర్చే దిశగా ఈ చర్యలు కొనసాగుతాయని టీటీడీ చైర్మన్ తెలిపారు.

## తెలంగాణను గ్లోబల్ స్పోర్ట్స్ హబ్‌గా మార్చేందుకు

# సహకరించండి..

### కేంద్రమంత్రికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి!

**తెలంగాణలో క్రీడాభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. తన ఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి సోమవారం కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి సహకరించాలని కోరారు. తెలంగాణను జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు వేదికగా మార్చేందుకు అవకాశం కల్పించాలని కేంద్రమంత్రికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.**

ఖేలో ఇండియాతో పాటు ప్రతిష్ఠాత్మకమైన జాతీయ, అంతర్జాతీయ క్రీడలను తెలంగాణలో నిర్వహించేందుకు అవకాశాన్ని కల్పించాలని కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయాకు



సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ క్రీడలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే క్రీడా వసతుల మెరుగుకు అన్నివిధాలా కృషి చేస్తోందని.. కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన సహకారం ఇవ్వాలని సీఎం కోరారు. ఖేలో ఇండియా పథకం కింద క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి, క్రీడాకారుల శిక్షణ, క్రీడా నిపుణుల ఎంపిక, ఇతర కార్యక్రమాలకు నిధులు కేటాయించాలని కోరారు. భువనగిరిలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, రాయగిరిలో స్విమ్మింగ్ పూల్, మహబూబ్‌నగర్‌లోని పాలమూరు యూనివర్సిటీలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో మల్టీపర్పస్ హాల్, హైదరాబాద్ హకీంపేట్ లో అర్చరీ రేంజ్, సింథటిక్ హాకీ ఫీల్డ్, ఎల్.బి.స్టేడియంలో స్క్వాష్ కోర్టు, నేచురల్ ఫుట్‌బాల్ ఫీల్డ్ అభివృద్ధి, సింథటిక్ ట్రాక్, గచ్చిబౌలిలో హాకీ గ్రౌండ్ నవీకరణ, నల్గొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణాలకు రూ.100 కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రి మాండవీయను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే 2036లో దేశంలో నిర్వహించే ఒలింపిక్స్‌లో కనీసం రెండు ఈవెంట్లు తెలంగాణలో నిర్వహించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు గతంలో మాదిరే రైలు ప్రయాణాల్లో ఛార్జీ రాయితీ ఇవ్వాలని సీఎం కోరారు.

# ఢిల్లీ-లండన్ ఫ్లైట్‌లో సాంకేతిక లోపం..

### ఇస్తాంబుల్‌లో అత్యవసర ల్యాండింగ్..

**టర్కీలోని ఇస్తాంబుల్ లో సాంకేతిక సమస్య తలెత్తడంతో అత్యవసరంగా ల్యాండ్ చేయాల్సి వచ్చింది. లండన్ లోని హీత్రూ విమానాశ్రయానికి వెళ్తున్న విమానంలో విమానం వ్యవస్థలో సమస్య ఉందని ఎయిర్ లైన్స్ గుర్తించిన తర్వాత ఇస్తాంబుల్ విమానాశ్రయంలో ల్యాండ్ చేయాల్సి వచ్చిందని విమానయాన సంస్థ వెల్లడించింది. ఈ కారణంగా ప్రయణికులు..**

న్యూఢిల్లీ నుండి లండన్ కు వెళ్తున్న వర్జిన్ అట్లాంటిక్ నడుపుతున్న విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. న్యూఢిల్లీ నుండి నేరుగా లండన్‌కు ప్రయాణీకులను



తీసుకెళ్లాల్సిన vs 301 విమానం మధ్యలో ఇబ్బందులను ఎదుర్కొంది. టర్కీలోని ఇస్తాంబుల్ లో సాంకేతిక సమస్య తలెత్తడంతో అత్యవసరంగా ల్యాండ్ చేయాల్సి వచ్చింది. లండన్ లోని హీత్రూ విమానాశ్రయానికి వెళ్తున్న విమానంలో విమానం వ్యవస్థలో సమస్య ఉందని ఎయిర్ లైన్స్ గుర్తించిన తర్వాత ఇస్తాంబుల్ విమానాశ్రయంలో ల్యాండ్ చేయాల్సి వచ్చిందని విమానయాన సంస్థ వెల్లడించింది. విమానంలో చిన్న సాంకేతిక సమస్య ఉన్నందున ముందు జాగ్రత్త చర్యగా ఈ చర్య తీసుకున్నట్లు ఎయిర్‌లైన్ అధికారిక ప్రకటనలో తెలిపింది. ఈ సంఘటన తర్వాత ఇస్తాంబుల్ విమానాశ్రయంలో చాలా గంటలు వేచి ఉండాల్సి వచ్చిందని ప్రయాణికులు ఫిర్యాదు చేశారు. విమానం సురక్షితంగా టర్కిష్ గడ్డపై దిగిన తర్వాత, ప్రయాణీకులందరినీ ఖాళీ చేయించి, నియమించబడిన వేయిటింగ్ హాల్ ప్రాంతానికి తరలించారు. అక్కడ వారికి పరిస్థితి గురించి వివరంగా తెలియజేశారు. వారందరినీ లండన్‌కు సురక్షితంగా చేర్చేందుకు గానూ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్టుగా తెలిపారు. అత్యవసర ల్యాండింగ్‌కు దారితీసిన సాంకేతిక సమస్య వల్ల ప్రయాణికులు, సిబ్బందికి ఎలాంటి హాని కలిగించలేదని ఎయిర్‌లైన్ స్పష్టం చేసింది. ఆలస్యం కారణంగా చాలా మందికి అసౌకర్యాన్ని కలిగించినప్పటికీ, ప్రయాణికుల క్షేమం ముఖ్యం కాబట్టి, అత్యవసరంగా ల్యాండ్ చేయాల్సి వచ్చిందని సంస్థ స్పష్టం చేసింది.

## ఆ విద్యార్థుల విషయంలో జగన్ నిర్లక్ష్యం వహించారు..

# మీరైనా పట్టించుకోండి

**(మొదటిపేజి తరువాయి)** 2020లో యూనివర్సిటీని స్థాపించారు. అప్పుడు కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అనుమతి ఇవ్వలేదు. తొలి బ్యాచ్‌లో చేరికలకు ప్రభుత్వం మభ్యపెట్టింది. ఇప్పటి వరకు తొలి బ్యాచ్ ఎన్‌రోల్‌మెంట్ కాలేదు. ఇలా ఎలా విద్యార్థుల జీవితాలను ఫణంగా పెట్టారు. ఇది జగన్ మోహన్‌రెడ్డి, ఎంపీ అవినాశ్‌రెడ్డి నిర్లక్ష్యం. ఇక్కడ అనుమతులు లేవని తెలిసి ఎందుకు మౌనంగా ఉన్నారు?అధికారంలో ఉన్నప్పుడు అనుమతుల కోసం ఎందుకు ప్రయత్నాలు చేయలేదు? సీవోఏ దిల్లీలోనే ఉంటుంది కదా.. ఎంపీ అవినాశ్ ఎందుకు వారితో మాట్లాడలేదు? ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. గత ప్రభుత్వం చేసిన తప్పును సరిదిద్దాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వానికి లేదా? ఏడాదిగా సీవోఏ అనుమతులు కావాలని విద్యార్థులు పోరాటం చేస్తున్నారు. కేంద్రంలో భాజపా అధికారంలో ఉంది.. సీవోఏ దిల్లీలోనే ఉంది. కేంద్రప్రభుత్వాన్ని చేతుల్లో పెట్టుకొని ఈ చిన్న పనిని ఎందుకు పట్టించుకోట్లేదు? సర్టిఫికెట్ లేకుంటే విద్యార్థుల జీవితాలు ఏమవ్వాలి? చంద్రబాబు, పవన్, లోకేశ్ దీనికి సమాధానం చెప్పాలి. ఆర్కిటెక్చర్ విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది" అని వైఎస్ షర్మిల అన్నారు.

# తగ్గుతున్న బంగారం, వెండి ధరలు..

**అంతర్జాతీయ మార్కెట్‌లో బులియన్ మార్కెట్ రేట్లు మన దేశంలో బంగారం ధరలపై ప్రభావం చూపుతాయి. ఇంకా అమెరికా డాలర్, రూపాయి మారక విలువ కూడా ఎఫెక్ట్ చూపిస్తుంది. భౌగోళిక ఉద్రిక్త పరిస్థితులు కూడా బంగారం ధరలను నిర్ణయిస్తాయి. అందుకే గోల్డ్ ధరలు స్థిరంగా ఉండవు. ఎప్పటికప్పుడు మారుతూ ఉంటాయి..**

అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. జూలై 7న దేశీయంగా బంగారం ధరల్లో స్వల్ప మార్పు ఉంది. పన్ను, ఎక్సైజ్ సుంకం కారణంగా బంగారం, వెండి ధరలు ప్రతిరోజూ హెచ్చుతగ్గులకు లోనవుతూనే ఉన్నాయి. బంగారం ధరలు ఒక రోజు తగ్గితే మరో రోజు పెరుగుతుంది. మన భారతీయ సాంప్రదాయంలో బంగారానికి మహిళలు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు. సోమవారం ఉదయం 6 గంటల సమయానికి తులం బంగారం ధరపై అతి స్వల్పంగా తగ్గింది. ఈ ధరలు రోజులో తగ్గవచ్చు, పెరగవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు. దేశీయంగా బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 98,820 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల ధర 90,590 రూపాయల వద్ద కొనసాగుతోంది. ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 98,820 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల ధర 90,590



రూపాయల వద్ద కొనసాగుతోంది. ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 98,970 రూపాయలు ఉండగా, అదే 22 క్యారెట్ల ధర 90,740 వద్ద కొనసాగుతోంది. ఇక హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 98,820 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల ధర 90,590 వద్ద కొనసాగుతోంది. బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 98,820 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల ధర 90,590 రూపాయల వద్ద ఉంది. విజయ వాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 98,820 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల ధర 90,590 వద్ద కొనసాగుతోంది. కోల్‌కతాలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 98,820 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల ధర 90,590 వద్ద కొనసాగుతోంది.

# ఏపీలో చంద్రన్న సుపరిపాలన

**ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవేరుస్తాం**

**పుట్టపర్తి పెద్ద కమ్మవారిపల్లెలో ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**త్రాగునీటి సమస్య ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చిన గ్రామస్తులు**

**తక్షణమే స్పందించి గంటలో నూతన బోరు వేయించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**బోర్ వేయడానికి భూమిని విరాళంగా ఇచ్చిన ముమ్మనేని కుటుంబ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి**

**ప్రజల సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే పల్లె సింధూర కు ప్రత్యేక అభిందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేసిన పెద్దకమ్మ వారిపల్లి గ్రామస్తులు**

**పుట్టపర్తి :** ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో చంద్రన్న సుపరిపాలన సాగుతోందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కొనియాడారు. కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి









చేసుకున్న సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద కమ్మవారి పల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. ముందుగా పెద్ద కమ్మ వారిపల్లి గ్రామానికి విచ్చేసిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి , ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి మేళ తాళాలతో ఆ గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. ఎమ్మెల్యే పల్లె సింధూర కు మహిళలు హారతులు పట్టి తిలకం దిద్దారు. తొలి ఏకాదశి వెంకటేశ్వర స్వామి దాసంగాలు పండుగ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం లో గ్రామస్తులు ఆధ్వర్యంలో నిర్వహించిన పండుగ కార్యక్రమానికి ఎమ్మెల్యే మాజీమంత్రి ప్రత్యేకంగా హాజరయ్యారు. గ్రామానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి లు ముందుగా వినాయకునికి పూజ నిర్వహించారు. అక్కడి నుంచి వేంకటేశ్వర ఆలయంలోను ,రాముని ఆలయంలో సీతా శ్రీరాముడికి ,సత్యసాయి బాబా కు వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి ఎమ్మెల్యే పర్యటించి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు కరపత్రం ద్వారా వెల్లడించారు. గ్రామంలో తాగునీటి సమస్య ఎక్కువుగా ఉందని గ్రామ ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నూతన బోరు వేయడానికి మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్ పిలిపించారు. అక్కడికక్కడే బోరు బండి పిలిపించి కొత్తగా బోరు వేయాలని ఎమ్మెల్యే కమిషనర్ కు ఆదేశించడంతో తక్షణం బోరు వాహనం పిలిపించి నూతన బోరు వేశారు. నీటి సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే గంట వ్యవధిలో గ్రామస్తుల అడిగిన త్రాగునీటి సమస్యకు గంటలో పరిష్కారం చూపారు. స్థలదాతలైన ముమ్మనేని కుటుంబ ముమ్మనేని వెంకట్రాముడు, ముమ్మనేని వెంకటనారాయణ, మరియు వారి కుటుంబ సభ్యులు ఊరు సమస్యను తమ సమస్యగా భావించి బోరు వేయడానికి స్థలాన్ని కేటాయించారు. గతంలో త్రాగునీటి సమస్య కొరకు త్రాగునీటి ట్యాంక్ నిర్మాణానికి కూడా స్థలాన్ని కేటాయించారు. అడిగిన మరుక్షణమే నూతన బోరు వేయించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి పెద్ద కమ్మవారి పల్లి గ్రామస్తులు ప్రత్యేక అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవేర్చే బాధ్యత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకుంటారని పేర్కొన్నారు. రాష్ట్రంలో గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందని దీంతో అప్పుల ఆంధ్రప్రదేశ్గా ఉన్న రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే అభివృద్ధి ఆంధ్ర ప్రదేశ్ గా మారుస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఒకవైపు సంక్షేమం , మరో వైపు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో అమరావతి రాజధాని, పోలవరం నిర్మాణ పనులు పూర్తి అయితే ఆంధ్రప్రదేశ్ రూపు రేఖలు మారుతాయని అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదన్నారు. కూటమి ప్రభుత్వంలో నియోజకవర్గంలో రూ.477 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో సుమారు 20 కోట్లతో గ్రామాల్లో సిసీ రోడ్లు నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఈ ఐదేళ్ల కూటమి పాలనలో నియోజకవర్గంలోని 193 చెరువులు ,2 రిజర్వాయర్లను హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా కృష్ణాజిల్లాలతో నింపుతామని తెలిపారు. అతి త్వరలో బుక్కపట్నం చెరువుకు ,మారాల రిజర్వాయర్లను కృష్ణా జలాలతో నింపుతామని వెల్లడించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్ , పుట్టపర్తి మున్సిపల్ టిడిపి ఫ్లోర్ లీడర్ రత్నప్ప చౌదరి,మాజీ జెడ్పిటిసి చెన్నకేశవులు , ముమ్మనేని వెంకటనారాయణ,టిడిపి సీనియర్ నాయకులు గంగాధర్ నాయుడు, సురేష్ నాయుడు, ఓబులేసు ,మురళి, సురేష్ చౌదరి ,కృష్ణ ప్రసాద్, వెంకటేష్, రామ్మోహన్ నాయుడు,ముమ్మినేని వెంకటరాముడు, భాగ్య, పలువురు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓబులేశుని స్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి

**మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**

**పుట్టపర్తి :** రాష్ట్ర ప్రజలపై ఓబులేశుని స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి ఆ దేవున్ని కోరుకున్నారు. పుట్టపర్తి మండలం జగరాజు పల్లి వద్ద తొలి



ఏకాదశి సోమవారం సందర్భంగా ఓబులేసుని ఆలయాన్ని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సందర్శించారు. మాజీ మంత్రికి ఆలయ పూజారులు,ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ఓబులేసుని స్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని దేవుని కోరుకున్నట్లు తెలిపారు అలాగే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన కోరుకున్నారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం తరపున తగిన సహాయ సహకారాలు అందిస్తానని మాజీ మంత్రి హామీ ఇచ్చారు.

**సీఎం రాక సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన మాజీ మంత్రి...** పుట్టపర్తి నియోజకవర్గం లోని కొత్తచెరువులో ఈనెల 10న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రక్కు సందర్భంగా అందకు తగిన ఏర్పాట్లను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరిశీలించారు. కొత్తచెరువు లోని ప్రభుత్వ పాఠశాల జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల మైదానం లో జరుగుతున్న పనులను పరిశీలించి తగు సూచనలు అందించారు ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఏర్పాట్లు పగడ్బందీగా ఉండాలని అధికారులకు సూచించారు. పుట్టపర్తి మండలం కప్పలబండ వద్ద ముఖ్యమంత్రి వేదిక ,కార్యకర్తలతో నిర్వహించే సభ స్థలాన్ని మాజీ మంత్రి పరిశీలించారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని కొత్తచెరువు లో మెగా పేరెంట్స్ డే మరియు ఉపాధ్యాయులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ నిర్వహించే సమావేశానికి ఈనెల 10 న విచ్చేస్తున్న సందర్భంగా ఈ పర్యటనను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులకు ,నాయకులకు , కార్యకర్తలకు మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సూచించారు. మాజీమంత్రి వెంట స్థానిక కూటమి పార్టీల నాయకులు గంగాధర్ నాయుడు సామకోటి ఆదినారాయణ , శ్రీరామ్ రెడ్డి ఎల్ఐసి నర్సింహులు , లాయర్ హరికృష్ణ, గూడూరు ఓబులేసు , గంగాధర్, సురేష్ చౌదరి ,కృష్ణ ప్రసాద్, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అరటి పరిశోధన కేంద్రం స్థల పరిశీలన చేసిన....

# జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి.

**అనంతపురం :** అరటి సంబంధించి టిష్యూ కల్చర్ మొక్కల ఉత్పత్తి మరియు పరిశోధన కొరకు పరిశోధన కేంద్రం ఏర్పాటు కొరకు జిల్లాలోని తాడిపత్రి మండలం తలారి చెరువు సర్వే నంబర్ 18 నందు అనుకూలమైన స్థలాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి. ఐఏఎస్ సోమ వారం ఢిల్లీ నుంచి విచ్చేసిన బిబిఎస్ఎస్ఎల్ ప్రతినిధి పరేష్ దేశాయ్ , రీస్ సెర్చ్ అండ్ డెవలప్మెంట్ ప్రతినిధి జయ ప్రకాష్, తెలుగు రాష్ట్రాల ప్రతినిధి ఇన్చార్జ్ తివారి మరియు అనంతపురం డివిజన్ రెవెన్యూ అధికారి కేశవ నాయుడు జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి లతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. భారతదేశ కేంద్ర ప్రభుత్వం అధీనంలో పనిచేస్తున్న భారతీయ బీచ్ సహకారి సమితి లిమిటెడ్ ( బి బి ఎస్ ఎస్ ఐ) ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నందు వివిధ పంటల విత్తనాభివృద్ధి కొరకు మరియు ముఖ్యంగా అరటి సంబంధించి టిష్యూ కల్చర్ మొక్కల ఉత్పత్తి మరియు పరిశోధన కొరకు పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయాలని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ప్రతిపాదనలు పంపడం జరిగింది. అలాగే అనంత పురం జిల్లా నందు ఏర్పాటు చేయమని జిల్లా కలెక్టర్ కు సూచనలు జారీ చేసిన నేపథ్యంలో నేడు పలు గ్రామాల స్థలాలను పరిశీలించి కేంద్ర సంస్థకు అనుకూలమైన విధంగా భూములను కలెక్టర్ పరిశీలించారు. 50 ఎకరాలలో అరటి టిష్యూ కల్చర్





ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత స్థల పరిశీలన అనంతరం భూమి ప్రతిపాదనలు తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ప్రతినిధుల బృందం తో మాట్లాడుతూ ముఖ్యంగా కేంద్రం ఏర్పాటు లో భాగంగా ప్రభుత్వానికి భూ సేకరణ ప్రతిపాదనలు పంపవలసి ఉన్నందున ప్రస్తుత స్థలాల ప్రాంతాలలో నీటి సౌకర్యం విద్యుత్ సరఫరా, రోడ్డు వసతి, నేల సామర్థ్యం, వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాంతంలో అరటి టిష్యూ కల్చర్ కేంద్రం ఏర్పాటు అయితే ముఖ్యమైన ఆహార పంటగా మెరుగైన కణజాల కల్చర్ అరటి ఉత్పత్తితోపాటు రైతులకు నాణ్యమైన పరిశో దాత్మకమైన పంటమొక్కను అందించేందుకు వీలుంటుందని, తద్వారా అరటి పంట ఉత్పత్తి ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందన్నారు. అంతేగాక తాడిపత్రి ప్రాంతం నుండి అరటి పంట ఎగుమతి కొరకు రైల్వే సౌకర్యం కూడా ఉందని బృందానికి వివరించారు. రానున్న భవిష్యత్తు రోజుల్లో ఈ ప్రాంతంలో మరింత అభివృద్ధి తో పాటు ఉద్యాన పంట రైతులు ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కలెక్టర్ పర్యటనలో తాడిపత్రి తాసిల్దార్ సోమశేఖర్, మండల సర్వేయర్ రామ్మోహన్, పలువురు వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్య సాయి జిల్లాలోని యువతకు కువైట్‌లో... నిర్మాణ రంగ ఉద్యోగావకాశాలు

**పుట్టపర్తి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (APSSDC) మరియు ఓవర్సీస్ మాన్పవర్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (OMCAP) వారు థట్ రుయా (https://thatruya.com/) వారి భాగస్వామ్యంతో కువైట్‌లోని నిర్మాణ రంగంలో నైపుణ్య ఉద్యోగాల కోసం అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాల కార్యక్రమాన్ని ప్రారంభించాయి. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రానికి చెందిన అనుభవజ్ఞులైన నిర్మాణ కార్మికులకు విదేశీ ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. దీనిలో భాగంగా. "సిరామిక్ ఫ్లోరింగ్, పెయింటింగ్, ఎలక్ట్రికల్ లేదా సీలింగ్ వర్క్స్‌లో ITI/డిప్లొమా కలిగి ఉండి, 3%-%5 సంవత్సరాల అనుభవం ఉన్న 25 నుండి 50 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన పురుష అభ్యర్థుల నుండి 2 సంవత్సరాల కాంట్రాక్ట్ ఉద్యోగాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం. నెలకు 200 నుండి 250 వరకు కువైట్ దీనార్లు (సుమారుగా ?56,000 నుండి ?70,000 వరకు) జీతం ఉంటుంది. వీసా ప్రాసెసింగ్, విమాన టికెట్లు, వైద్య సదుపాయాలు, నివాసం వంటి ఏర్పాట్లను కంపెనీ వారు చెల్లిస్తారు. అభ్యర్థులు చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్, ITI/డిప్లొమా సర్టిఫికెట్, అనుభవం ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలి." ఆసక్తి ఉన్న అభ్యర్థులు https://naipunyam.ap.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చు తమ బయోడేటాను skillinternational@apssdc.in కు మెయిల్ చేయవచ్చు లేదా హెల్ప్‌లైన్ నెంబర్ 9988853335 లో సంప్రదించవచ్చు అని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ తెలియజేశారు.దరఖాస్తుకు చివరి తేదీ: 12 జూలై 2025.అని ఓ ప్రకటన విడుదల చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

**రైతన్నల ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన బీమా పథకం**

## సద్వినియోగం చేసుకోండి: జిల్లా కలెక్టర్ టి. ఎస్. చేతన్

**పుట్టపర్తి :** ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన (%ాపీఖీద్%) పథకం క్రింద ఖరీఫ్, 2025 సంవత్సరానికి గాను ప్రభుత్వం ప్రకటన చేసింది. ఖరీఫ్ 2025 సంవత్సరానికి గాను శ్రీ సత్య సాయి జిల్లాలో దిగుబడుల ఆధారంగా పంటల భీమా కోరకు, కంది, వరి, మొక్క జొన్న, ఆముదం, రాగి పంటలు ఉన్నాయి. పై పథకం అమలుకు గాను అగ్రికల్చరల్ ఇన్సూరెన్స్



కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కంపెనీ ఎంపిక చేయబడ్డది. అలాగే, నూతన వాతావరణ ఆధారిత పంటల భీమా పథకంలో జిల్లాలో ప్రత్తి, వేరుసెనగ, దానిమ్మ, బత్తాయి, టమోటా పంటలు ఉన్నాయి. పై పథకం అమలుకు గాను %×టటషేశీ-ుశీనఅశీ% కంపెనీ అమలు చేస్తుంది. పంటల భీమా పథకంలో రైతులు సొంతంగా ప్రీమియం చెల్లించి నమోదు చేసుకోవాలి. రైతులు ప్రీమియం బ్యాంకులో పంట రుణం తిసుకునేటపుడు, భీమా కూడా చేయించు కోవచ్చు. పంట రుణంలో ప్రీమియం మినహాయించుకుంటారు. ఒకవేల రైతుకు ఇష్టం లేకపోతె భీమా చేయించు కోవడం నుండి మినహాయింపు కోరవచ్చు. రైతు ప్రీమియం ను జాతీయ పంటల భీమా పోర్టల్ నందు నేరుగా కానీ, మీ సేవా కేంద్రము నందు గాని నామోదు చేసుకోవచ్చు.ఏకరానికి కంది పంటకు 102 రూపాయలు, వరి పంటకు– 200, మొక్క జొన్నకు– 165, ఆముదం, రాగి పంటలకు 100 రూపాయలు, ప్రత్తి పంటకు– 1900, వేరుసెనగకు– 640, దానిమ్మ పంటకు 3750 రూపాయలు, బత్తాయి పంటకు 2750 రూపాయలు, మరియు టమోటా పంటకు 1600 రూపాయలు చెల్లించాలి. కావున జిల్లా లోని రైతులు అందరూ పంటల భీమా పథకం లో నమోదు చేయించు కొని, ప్రతీకుల పరిస్థితులలో పంట నష్టాలు వచ్చినపుడు భీమ పరిహారం పొందాలని జిల్లా కలెక్టర్ వారు రైతులందరినీ కోరుతూ, భీమాకు సంబంధంచిన పోస్టర్లను విడుదల చేశారు.

# మాట ఇచ్చాం.. 6 నెలల్లో నెరవేర్చాం

**ఉరవకొండ అభివృద్ధికి సేవకుడిగా పని చేస్తా..**

**ప్రజల ఆశీస్సులు మాకు ఇవ్వండి.. పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తాం**

**రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్**

**ఉరవకొండ ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయంలో పట్టణంలో ఇంటింటికి తాగునీటి సౌకర్యం కల్పించేందుకు కోసం ఏర్పాటుచేసిన రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించిన మంత్రివర్యులు పయ్యావుల కేశవ్**

**అనంతపురం :** ఉరవకొండ పట్టణంలో ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని గత ఎన్నికల్లో మాట ఇచ్చామని, ఆ మాటను నెరవేర్చి 6 నెలల్లో తాగునీటి సమస్యకు పరిష్కారం చూపామని రాష్ట్ర ఆర్థిక %డ% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ఉరవకొండ నియోజకవర్గ కేంద్రంలోని ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయంలో సోమవారం పట్టణంలో ఇంటిం టికి తాగునీటి సౌకర్యం కల్పించేందుకు కోసం ఏర్పాటు చేసిన రక్షిత మంచినీటి







పథకాన్ని మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. జల్ జీవన్ మిషన్ కింద 22 కోట్ల రూపాయలతో చేపట్టిన రక్షిత మంచినీటి పథకంలో భాగంగా 16.35 కోట్ల రూపాయల నిధులతో కూడేరు మండలం ఉదిరిపికొండ నుంచి ఉరవకొండ వరకు నిర్మించిన తాగునీటి పథకాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో హామీ ఇచ్చామని, ఆ మేరకు 01.01.2025న పనులు మొదలుపెట్టి 30 ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపిస్తూ 6 నెలల్లో తాగునీటి పథకం పనులను పూర్తి చేశామన్నారు. ఉరవకొండ పట్టణ తాగునీటి సమస్యకు ఈరోజు పరిష్కారం లభించిందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురి అయిన ఉరవకొండ పట్టణ తాగునీటి వ్యవస్థని గాడిన పెట్టే ప్రయత్నం చేస్తున్నామన్నారు. గతంలో ఉరవకొండ పట్టణంలో 15 రోజులకి ఓ సారి నీళ్లు ఇచ్చే విధానం చూసామని, గత ఐదేళ్లలో ఒక మీటర్ పైప్ లైన్ కూడా వేయలేకపోయారన్నారు. పీఏబీఆర్ డ్యాం నుంచి ఉదిరిపికొండకు గతంలోనే పైపులైను వేస్తే, ఉదిరిపికొండ నుంచి దాదాపు 17 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఈరోజు ఉరవకొండ సంపులోకి నీళ్లు తీసుకువచ్చామని, ఇక్కడి నుంచి పట్టణానికి నీటి సరఫరా చేస్తామన్నారు. ఉరవకొండలో ఎక్కడ చూసిన తాను చేసిన పనే కనిపిస్తుందని, గతంలో ఉరవకొండలో మూడవ ట్యాంకు కట్టింది తామేనన్నారు. పనులు ప్రారంభించిన ఆరు నెలల్లోనే పూర్తి చేయడం రాష్ట్రంలోనే ఒక రికార్డు అన్నారు. పూర్తి స్థాయిలో నీళ్లు రావడానికి ఇంకా సమయం పడుతుందన్నారు. గతంలో తాము సిద్ధం చేసి ప్రణాళిక వేసిన పనులు కూడా ఐదేళ్ల కాలంలో చేపట్టలేదన్నారు. ఉరవకొండ ప్రజలు పనిచేసే వారికి పట్టం కట్టారని, ఇవాళ మంచి ఫలితాలు చూస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో పరిశుభ్రతపై దృష్టి పెడతామని, తర్వాత ఇళ్ల పట్టాలు, ఇళ్ల నిర్మాణం లాంటి అనేక సమస్యలను పరిష్కరిస్తామన్నారు. నేను ఎప్పుడు ఉరవకొండ అభివృద్ధికి సేవకుడిగా, మొదటి కూలీగా పని చేస్తానన్నారు. ఉరవకొండ పట్టణంలో అన్నా క్యాంటీన్ ని ఏర్పాటు చేస్తామన్నారు. ఉరవకొండలో ఇంకా చాలా చేయాల్సిన పనులు ఉన్నాయని, ప్రజల ఆశీస్సులు మాకు ఇవ్వండి.. పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, డిఈ సప్రిన్, ఏఈలు ఐజయ్య, దివ్య, తహసీల్దార్ మహబూబ్ భాష, ఎంపీడీవో రామిప్రసాద్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పల్లె సాక్షి



## ఒకటవ తేదిన ఇంటి తలుపుతట్టి...

# పథకాలు ఇస్తున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం

**అందుకే ఏడాది పాలనపై ఎటు చూసినా హర్షం వ్యక్తమవుతోంది...సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి**

**19వ డివిజన్ సాయినగర్ లో తొలి అడుగు-ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం..జిల్లాను ఆటోమొబైల్, సోలార్ హబ్ గా మారుస్తున్నామన్న దగ్గుపాటి**

**అనంతపురం :** అనంతపురం జిల్లాను ఆటోమొబైల్, సోలార్ హబ్ గా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలోని 19వ డివిజన్ సాయి నగర్ లో ఆయన సుపరిపాలనలో తొలిఅడుగు - ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్తూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చాలా చోట్ల ఒకటవ తేదీ పింఛన్ ఇంటికి వచ్చి అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తల్లికి వందనం ఇంట్లో ఉన్న అందరి పిల్లలకి వచ్చిందని కొందరు మహిళలు హర్షం వ్యక్తం చేశారు. మరికొన్ని చోట్ల ఎమ్మెల్యే దగ్గుపాటికి కొన్ని విజ్ఞప్తులు కూడా చేశారు. సూర్య నగర్ కాలనీవాసులు మరువ వంక వలన ఇబ్బందులు పడుతున్నామని భారీ వర్షాలు వచ్చిన సమయంలో కాలనీలోకి నీరు వస్తోందని చెప్పారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ నడిమి వంక, మరువంక ప్రొటెక్షన్ వాల్ నిర్మించేందుకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపామని త్వరలోనే పనులు కూడా ప్రారంభిస్తామన్నారు. మరికొన్నిచోట్ల ఇంటి పట్టాలు, ఇళ్ల నిర్మాణాల గురించి విజ్ఞప్తులు చేయగా ఇవి కూడా ఈ ఏడాదిలోనే మొదలవుతాయని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఏడాది కాలంలోనే కీలకమైన హామీలన్నీ నెరవేర్చి ప్రజల్లోకి వచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనపై ప్రజల నుంచి హర్షం వ్యక్తమవుతోందన్నారు. మెగా డీఎస్సీ, పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వంటి పథకాల మీద ప్రత్యేకించి హర్షం వ్యక్తమవుతోందన్నారు. తొలి ఏడాదిలోనే 9.50 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు, 8.50 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కూడా కల్పించారన్నారు. గతంలో అనంతపురం జిల్లాలో కియా పరిశ్రమను తీసుకురావడం



వలన 35వేల మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. తాజాగా మరికొన్ని ఆటోమొబైల్ పరిశ్రమలు తీసుకొస్తున్నారని, సోలార్ ఇండస్ట్రీస్ కూడా పెద్ద ఎత్తున వస్తున్నాయని అన్నారు. ఈ నాలుగేళ్ల కాలంలోనే అమరావతి, పోలవరం నిర్మాణాలను పూర్తి చేస్తామన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎన్నో కార్యక్రమాలు చేసినా చెప్పుకోలేకపోయామన్నారు. ఈసారి చేసిన వాటి గురించి విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నామన్నారు. ఇంకా నాలుగు ఏళ్లలో చేయాల్సిన కార్యక్రమాలు చాలా ఉన్నాయని ప్రజల నుంచి పూర్తి సహకారం అవసరమని ఎమ్మెల్యే దగ్గుపాటి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో 39వ డివిజన్ కార్పొరేటర్ బాలాంజనేయులు, డివిజన్ నాయకులు లక్ష్మీదేవమ్మ , ఓబుల్ రెడ్డి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గడ్డం సుబ్రహ్మణ్యం, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, అర్బన్ బ్యాంక్ చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి జె ఎల్ మురళీధర్, రాయల్ మురళి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగవరం రవి, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మోద్దీన్, కార్పొరేషన్ డైరెక్టర్లు పరమేశ్వర్, కొండన్న, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, టిడిపి సీనియర్ నాయకుడు నాగన్న, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వెంకటేష్, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయి వెంకటనారాయణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘ తేజస్విని, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం నాగభూషణం, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మాజీ కోఆప్షన్ సభ్యుడు మున్వర్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిదాసు, బీసీ సెల్ నగర అధ్యక్షుడు గోపాల్ గౌడ్, ఎస్టీ సెల్ నగర అధ్యక్షుడు మనోహర్, మాజీ కార్పొరేటర్లు సరళ, మల్లెల దుర్గేష్, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, డిష్ ప్రకాష్, దాడి మల్లికార్జున, సరిపోటి శ్రీకాంత్, రమాదేవి, వద్దే భవాని, అయేషా, మణి రవి, గోళ్ళ సుధాకర్ నాయుడు, సుంకన్న, శ్రీనివాస్ గౌడ్, ఈడిగ నాగభూషణం, బెస్త పవన్ కుమార్, గంగవరం అంజి టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

---

## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను

# వినియోగించుకోండి

**ఈనెల 07వ తేదీన పామిడిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం**

**పామిడి మండల కేంద్రంలోని జగన్నాథ పద్మావతి కన్వెన్షన్ హాల్లో కార్యక్రమం నిర్వహణ**

**పామిడి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**

**అనంతపురం :** మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు



దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి %వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ% (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈనెల 07వ తేదీన పామిడిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం : ఈనెల 07వ తేదీన సోమవారం పామిడిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని పామిడి మండల కేంద్రంలోని జగన్నాథ పద్మావతి కన్వెన్షన్ హాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. పామిడి మండల ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతపురం కలెక్టరేట్లో గ్రీవెన్స్ స్వీకరణ ఉండదని తెలిపారు

---

## అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

**అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు**

**జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్**

**పుట్టపర్తి :** తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వచ్చే అర్జీదారుల సమస్యలను.. అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపుహాల్లో.. ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తో పాటు డిఆర్వో పార్థసారథి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ,రామ సుబ్బయ్య, ఆర్డీవో సువర్ణలు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ.... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ ల మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని.. (1)ధర్మవరం మండలం నిమ్మలకుంట గ్రామం కు చెందిన ఎస్. వెంకట రాముడు తాను టోలుబొమ్మలాట కళాకారుడని తనకు రాబోయే వినాయక చవితి పండుగ సందర్భంగా తోలుబొమ్మలాట కార్యక్రమం ఇప్పించాలని కోరి యున్నారు. (2)మడకసిరా మండలం టి డి పల్లి గ్రామానికి చెందిన శ్రీరామప్ప వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని అభ్యర్థించారు. (3)కనగానిపల్లి మండలం , భద్రాపురం గ్రామం కు చెందిన ఏం. మనోష్మ రెడ్డి తన భర్త మానసిక స్థితి బాగులేక తప్పిపోయాడని, తన కుమార్తె కు 6 వ తరగతి కస్తూరిబా హాస్టల్ నందు సీటు. ఇప్పించవలసిందిగా కోరారు.0 ఈ రోజు కార్యక్రమంలో పుట్టపర్తి-60, పెనుకొండ-44, ధర్మవరం-41, మరియు కదిరి 27 వినతులు మొత్తం 172 అర్జీలు స్వీకరించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

---

## పిఏబిఆర్ పంపురూములో నూతన మోటార్లను ప్రారంభించిన

# రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్..







**అనంతపురం :** ఉరవకొండ మండలంలోని పిఏబిఆర్ వద్దనున్న రక్షిత మంచినీటి పథకం (ఉరవకొండ మరియు ఇతర గ్రామాలు) పంపురూములో సోమవారం నూతనంగా ఏర్పాటు చేసిన పి1, పి2, పి3 (ఒక్కోటి 350 హెచ్.పి కెపాసిటీ కలిగిన) మోటార్లను రాష్ట్ర ఆర్థిక %ద% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ప్రారంభించారు. పిఏబిఆర్ పంపురూములో నూతనంగా ఏర్పాటు చేసిన పి1, పి2, పి3 మోటార్లను స్విచ్ ఆన్ చేసి మంత్రి ప్రారంభించారు. అనంతరం పంప్ హౌస్ లో నీటి శుద్ధిని మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పిఏబిఆర్ పంపురూమ్ లో ఒక మీటరు ఉంటుందని.. దీని ద్వారా ఎంత నీరు వెళ్తూ ఉందనేది తెలుస్తుందని పేర్కొన్నారు. పిఏబిఆర్ నుంచి నీటి సరఫరాపై పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. మోటార్ల ద్వారా పిఏబిఆర్ నుంచి ఉదిరిపికొండ ఏర్పాటు చేసిన జివిఎల్ఆర్ (2 లక్షల కెపాసిటీ కలిగిన గ్రౌండ్ లెవెల్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్)కు నీరు సరఫరా కానుంది. ఒక మోటార్ ద్వారా ఉదిరిపికొండ నుంచి కూడేరు మండలం మొత్తానికి నీటి సరఫరా జరగనుంది. మరో మోటార్ ద్వారా ఉరవకొండ పట్టణానికి నూతన పైప్లైన్ ద్వారా నీటి సరఫరా చేయనున్నారు. పిఏబిఆర్ పంప్ రూమ్ లో నూతనంగా మూడు మోటర్లు ఏర్పాటు చేయడంతో ఎలాంటి ఆటంకం లేకుండా నీటి సరఫరా జరగనుంది. మరో మోటార్ స్టాండ్ బైలో ఉండి నీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందుబాటులో ఉంటుంది. నూతనంగా ఏర్పాటు చేసిన మోటార్లను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, డిఈ సచిన్, ఏఈలు బజయ్య, దివ్య, తహసీల్దార్ మహబూబ్ భాషా, కాంట్రాక్టర్ రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

---

### ఈనెల 10వ తేదీన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్

# 2.0 కార్యక్రమం నిర్వహణ

**1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో పిటీఎం నిర్వహణ**

**జిల్లాలో పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించి విజయవంతం చేయండి**

**ప్రెస్ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**

**అనంతపురం :** జిల్లావ్యాప్తంగా జూలై 10వ తేదీన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ 2.0 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో మెగా పేరెంట్ టీచర్స్






మీటింగ్ 2.0 (మెగా %భావీ% 2.0) కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత ఏడాది డిసెంబర్ లో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ ను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం జూలై 10వ తేదీన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ 2.0 కార్యక్రమాన్ని చేయబోతున్నామన్నారు. 1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, సంస్థల్లో, మోడల్ స్కూల్ లలో, కెజిబివి, ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్ సంస్థల్లో పిటీఎం నిర్వహించడం జరుగుతుందన్నారు. దాంతోపాటు తల్లికి వందనం పథకాన్ని కూడా అమలు చేయడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి ఆదేశాల మేరకు అర్థపూర్వకంగా, సమర్థవంతంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. జిల్లాలో 2.32 లక్షల మంది పిల్లలు ప్రభుత్వ బడిలో చదువుతున్నారని, వారితో పాటు వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ప్రభుత్వ బడికి పిల్లలను పంపించేటప్పుడు మొత్తం ప్రభుత్వం, టీచర్ చూసుకోవాలని కాదని, అందరి భాగస్వామ్యం పిల్లల భవిష్యత్తులో ఉందనేది ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, దాతలు, పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ పాల్గొంటారన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య పరస్పర అవగాహన పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఇది ఒక పండుగ వాతావరణంలో, సమగ్ర విద్యా అభివృద్ధికి దోహదపడే విధంగా నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం భోజనం 1 గంట సమయం వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి సహపంక్తి భోజనాన్ని కూడా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు హోలిస్టిక్ ప్రోగ్రెస్ రిపోర్టులను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏక్ పేడ్ - మా కే నామ్ (అమ్మ పేరుతో ఒక మొక్క) కార్యక్రమం కింద మొక్కను నాటడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క పిల్లలకు ఒక గ్రీన్ పాస్పోర్ట్ ఇస్తారన్నారు. ఒక్కొక్కరు ఒకటి నుంచి మూడు మొక్కలు దత్తత తీసుకోవాలని, ఈ కార్యక్రమంలో తల్లి పాదాలకు వందనం చేసి మొక్కను నాటుతారని, అది మాను అయ్యేవరకు కాపాడాలన్నారు. ఇందుకు సంబంధించి లీప్ యాప్ లో వివరాలను అప్లోడ్ చేయాలని, ఈ కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు లో నమోదు అయ్యేలా చేపడుతున్నామన్నారు. ప్రతి మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమాన్ని డాక్యుమెంటేషన్ కూడా చేస్తున్నామని, ఇందుకోసం 30 సెకండ్ల వీడియోక్లిప్, మూడుఫోటోలు అప్లోడ్ చేసేలా డాక్యుమెంట్ చేసి, రాష్ట్రవ్యాప్తంగా 2.3 కోట్ల మంది ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో ఈ కార్యక్రమంలో పాల్గొనేలా విద్యాశాఖ ప్రణాళిక రచించిందన్నారు. ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలోని 1,739 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, 676 ప్రైవేట్ పాఠశాలలు మొత్తం కలిపి 2,415 పాఠశాలల్లో మరియు 28 ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలల్లో, 68 ప్రైవేట్ కళాశాలలో కలిపి 96 కళాశాలల్లో ఈ కార్యక్రమంలో నిర్వహిస్తున్నామన్నారు. మొత్తం 2,511 పాఠశాలలు, కళాశాలల్లో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమం నిర్వహిస్తుండగా, మొత్తం 4,37,777 మంది విద్యార్థులు ఈ కార్యక్రమం లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎంఈఓలు, ఉపాధ్యాయులు విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ ను చాలా వినూత్నంగా చేపడుతున్నామని ఆయన తెలిపారు. పిల్లల చదువులో తల్లి యొక్క పాత్ర పై పోటీలు నిర్వహిస్తామని, వారికి బహుమతులు అందిస్తామన్నారు. ఇప్పటికే జిల్లాలో సర్వేపల్లి రాధాకృష్ణ కిట్స్ జిల్లాకు 36,62,563 వస్తువులు రావడం జరిగిందని, మరో 4,240 వస్తువులు 48 గంటలలో వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే పిల్లలు ప్రభుత్వం అందించిన కిట్లను, యూనిఫామ్, షూస్ ధరించి పాల్గొంటారని, తల్లులకు వందనం చేస్తారని, ఈ కార్యక్రమంపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయిలో మంత్రి, ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఆరోగ్యశాఖ ద్వారా విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులపై తల్లిదండ్రులకు తెలియజేయడం జరుగుతుందని, హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి హెల్త్ కార్డులను ఇవ్వడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖ వారు సే నో టు డ్రగ్స్, సైబర్ క్రైమ్స్ పై పాటించాల్సిన మెళకువల గురించి అవగాహన కల్పిస్తారన్నారు. మీడియా మిత్రులు కూడా దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించి ఈ కార్యక్రమం జరిగే ప్రాంతంలో ప్రతి విద్యార్థి యొక్క తల్లిదండ్రులు పాల్గొనేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈవో ప్రసాద్ బాబు, డివిఈఓ వెంకటరమణ నాయక్, సమగ్ర శిక్ష ఏపీసీ శైలజ పాల్గొన్నారు.

---

## పలువురి కుటుంబాలు పరామర్శించిన శ్రీధర్ రెడ్డి

**బుక్కపట్నం,/నల్లమాడ :** వైయస్సార్ పార్టీ పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సోమవారం బుక్కపట్నం,నల్లమాడ మండలాల్లో పలువురి కుటుంబాలను సందర్శించి పరామర్శించారు. వివరాల్లోకెళ్తే బుక్కపట్నం మండలం, కొండాపురం గ్రామానికి చెందిన కుల్లాయప్ప గుండె పోటుతో మరణించడం చాలా విచారకరమని, కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి పార్టీ అన్ని వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇదే మండలానికి చెందిన చిలకల గడ్డ పల్లి గ్రామానికి చెందిన వైఎస్ సర్పంచ్ భాస్కర్ రెడ్డి భార్య అరుణమ్మ ఇంట్లో వంట వండుతున్న



సమయంలో ప్రెజర్ కుక్కర్ పేలి తీవ్రంగా గాయపడిన విషయం తెలుసుకొని వారింటికి వెళ్లి పరామర్శించారు. నల్లమాడ మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రమణారెడ్డి భార్య ప్రమీలమ్మ ప్రమాదవశాత్తు గాయపడిన విషయం తెలుసుకొని వారి కుటుంబానికి పరామర్శించి ధైర్యం చెప్పారు. తదనంతరం బసిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు అరవింద్ రెడ్డిని తన కుటుంబ సభ్యులను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి వెంట పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

APTEL 2022 / 16169
పల్లె సాక్షి
కర్నూలు నంద్యాల

# దళితులపై దాడి జరిగితే కేసు నమోదు పై నిర్లక్ష్యం ఎందుకు..??

## స్థానిక పోలీస్ స్టేషన్ ముందు నిరసనలు .... జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపకులు చిక్కం జానయ్య

## పీర్ల పండుగలో మాదిగ వెంకట రాముడు పై బోయలు దాడి చేస్తే ఇంతవరకు ఎస్సీ ఎస్టీ కేసు కట్టలేదు

**పెద్దకడబూరు జూలై 7 (పల్లెసాక్షి ):** పెద్దకడబూరు మండలం హెచ్ మురవణి గ్రామంలోని ఆదివారం సాయంత్రం 4 గంటల 20 నిమిషాల సమయం నందు గ్రామంలో బోయలు అలయ బలయ ఆడుతుండగా ఆ అలయ బలయాను చూడదానికి ఆ గ్రామానికి చెందిన మాదిగ సిందాల వెంకటరాముడు వెళ్తే ఆ గ్రామా బోయ కులస్తులు బోయ వీరేష్,బోయ లసుముడు లు కులవివక్షత, అంటరానితనం, చూపించి,మా ఏరియాలోకి వచ్చి చూసే అంత మొనగాడు అయితివా అని,కుల అహంకారంతో మూకుమ్మడిగా మాదిగ వెంకట్ రాముడు పై దాడి చేయడం హేయమైన చర్య అని నేడు జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఏఎస్ఐ శివరాములకు బాధ్యతలు ఫిర్యాదు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఆదివారం జరిగిన సంఘటనలకు ఇంతవరకు కేసు నమోద చేయలేదని స్టేషన్ ముందు నిరసనలు వ్యక్తం చేశారు.అనంతరం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చి బాధితుని పరామర్శించి అన్ని మూల కోణాల తెలుసుకొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంటనే ముద్దాయిలైన బోయ వీరేష్, బోయ లసుముడు లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు 24 గంటల్లో నమోదు చేయలేకపోతే భారీ ఎత్తున ధర్నాలు చేస్తూ ఈ కర్నూలు జిల్లాలోని బోయల ఆధిపత్యం ఎక్కువ అయి మొన్న లక్ష్మీనారాయణ హత్య,నిన్న ధనపురం సర్పంచ్ చంద్రశేఖర్ మరియు చట్నీహళ్లి మాదిగలపై దాడులు నేడు మురవణి






వెంకటరాముడు పై వివక్షత దాడి జరగడం ఈ దేశానికి ఒక గొడ్డలి పెట్టులాంటిది. రాబోయే రోజుల్లోనూ బోయలు ఇలాంటి ఆగత్యాలు మానుకొని పరస్పరంగా కలిసి మెలిసి ఉంటూ అభివృద్ధిలో నడవాలి తప్ప ఇలా నిరంతరం క్రైమ్ కు పాల్పడం సబబు కాదు. అదేవిధంగా బోయలకూడా ఎస్టీ జాబితా కావాలని కోరుతున్నారు ఇలాంటి ఆగత్యాలు చేస్తే మీకు ఎస్టీ జాబితా ఎవరిస్తారని హెచ్చరించడం జరిగింది. మురవణి వెంకటరాముడు పై జరిగిన అగత్యాన్ని ఖండిస్తూ న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తామని మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షులు ముత్తు సుమాల మాదిగ జై భీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రత్న మాదిగ జై భీమ్ ఎమ్మార్పీఎస్ పెద్దకడబూరు జె.ముక్కరన్న మాదిగ ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు శావల బుజ్జిబాబు మాదిగ జై భీమ్ ఎంఆర్పిఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు అబ్రాహాము,జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షురాలు కదిరికోట పద్మక్క జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు టౌన్ అధ్యక్షులు గుంటేప్ప జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు టౌన్ ఇన్చార్జి కదిరికోట రాజు,నందవరం మండలం ప్రధాన కార్యదర్శి శవాల శాంతిరాజు,జై భీమ్ ఎమ్మార్పీఎస్ పెద్దకడబూరు మండల అధ్యక్షులు ఆదాము మాదిగ జై భీమ్ ఎమ్మార్పీఎస్ పెద్దకడబూరు మండల నాయకులు,రాజకుమార్, పృథ్వి, ప్రభాకర్,ఆనంద్ మురవణి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు బాపుల దొడ్డి గ్రామంలో వైయస్సార్ విగ్రహావిష్కరణ

### విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథులుగా మంత్రాలయం నియోజకవర్గం శాసనసభ్యులు వై.బాలనాగిరెడ్డి హాజరు

### మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి పిలుపు





పెద్దకడబూరు జూలై 7 (పల్లె సాక్షి ) పెద్దకడబూరు మండల పరిధిలోని బాపుల దొడ్డి గ్రామంలో నేడు ఉదయం 11 గంటలకు వైయస్సార్ జయంతి సందర్భంగా వైయస్సార్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఉంటుందని మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వై. బాలనాగి రెడ్డి మరియు జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్ రెడ్డి పాల్గొంటారని కాబట్టి మండలంలోని గ్రామ సర్పంచులు,ఎంపీటీసీలు మరియు ముఖ్య నాయకులు, గ్రామ నాయకులు అందరూ అధికసంఖ్యలో పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు తెలిపారు...

# యురియా కోసం సొసైటీ వద్ద... బారులు తీరిన రైతులు

**పెద్దకడబూరు,జూలై 7 పల్లెసాక్షి** పెద్దకడబూరు గ్రామంలోని సొసైటీ వద్ద యూరియా కోసం రైతులు సోమవారం క్యూ కట్టారు.సొసైటీ తాళాలు తీయ్యకముందే సొసైటీ




పరిధిలోని గ్రామాల రైతులు పట్టాదారు పాస్ పుస్తకాలు చేత పట్టుకొని సొసైటీ వద్ద యూరియా కోసం బారులు తీరారు బిల్లు వేసే కౌంటర్ వద్ద రైతులు ఎగబడ్డారు. సొసైటీ సిబ్బంది రైతులు క్యూ లో వస్తేనే యూరియా పంపిణీ చేస్తామని సూచించారు. ఇక్కడి వ్యవసాయ అధికారులు యూరియా స్టాక్ తెప్పించడంలో నిర్లక్ష్యం చేయడంతోనే ఈ దుస్థితి దాపురించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా తెప్పించడంలో ఏవో ప్రత్యేక చొరవ చూపించక పోవడంతో రైతులకు శాపంగా మారిందన్నారు. ఇప్పటికైనా వ్యవసాయ అధికారి స్పందించి యూరియా కొరత తీర్చాలని రైతులు డిమాండ్ చేశారు.సొసైటీ వద్దకు చేరుకున్న మండల వ్యవసాయ అధికారిణి సుచరిత మాట్లాడుతూ యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దని మండలానికి 100 మెట్రిక్ టన్నులు మంజూరు అయిందన్నారు. ఇందులో మొదటి విడత కింద 27 టన్నులు, రెండవ విడత కింద 25 టన్నులు సొసైటీకి వచ్చిందన్నారు. మిగిలిన 48 టన్నులు రెండు మూడు రోజుల్లో సొసైటీకి స్టాక్ వస్తుందని, రైతులు ఆందోళన చెద్దవద్దని హామీ ఇచ్చారు. ప్రభుత్వ నిబంధనల మేరకు రైతులకు యూరియా పంపిణీ చేయాలని సొసైటీ సీఈఓ మురళీధర్ రెడ్డిని ఏవో సుచరిత ఆదేశించారు.

# జూలై 10వ తేదీన.. మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు** : జిల్లావ్యాప్తంగా జూలై 10 వ తారీఖున టాలెంట్ టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు శనివారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పాత్రికేయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గత ఏడాది విద్యాశాఖ తరఫున మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ ను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం కూడా రాష్ట్రవ్యాప్తంగా జూలై 10వ తేదీన ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సత్యసాయి జిల్లాలో ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. జిల్లా స్థాయిలో ఇన్చార్జి మినిస్టర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంజరుగుతుందన్నారు. జిల్లాలో కూడా సర్పంచ్ మొదలుకొని ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొంటారన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు, ఇంటర్మీడియట్ కళాశాలలు (ప్రైవేట్, ప్రభుత్వ), జూనియర్ కాలేజీలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య పరస్పర అవగాహన పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్నిచేపడుతున్నామన్నారు. ఇది ఒక పండుగ వాతావరణంలో, సమగ్ర విద్యా అభివృద్ధికి దోహదపడే విధంగా నిర్వహించనున్నామన్నారు.ఈ కార్యక్రమం ఉదయం 9 గంటలకు ప్రారంభమైమధ్యాహ్నం భోజనం సమయం వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పిల్లలందరికీ నాణ్యమైన విద్యనూ అందించడానికి విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధిని నిర్ధారించడానికి పాఠశాల విద్య, సమాజ భాగస్వామ్యంతో జూలై, 10న మెగా పిటిఎం2.0 కార్యక్రమం నిర్వహణ. పిల్లల ఉచిత మరియు నిర్భంద విద్యాహక్కు చట్టం – 2009, జాతీయ విద్యావిధానం–2020, విద్యా పురోగతి కోసం ప్రజల భాగస్వామ్యం ముఖ్యంగా తల్లితండ్రుల పాత్ర మెగా పిటిఎంలో కీలకమని, మెగా పిటిఎం ద్వారా తల్లితండ్రులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాలల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి వేదికగా పనిచేస్తోందన్నారు. తల్లితండ్రులకు వారి పిల్లల విద్యా పురోగతి, ప్రవర్తన సామజిక సమస్యల గురించి అవగాహన చేసుకోవడానికి మెగా పిటిఎం దోహద పడుతుందని తెలిపారు. ప్రభుత్వం అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల్లో ఒక రోజు మెగా పేరెంట్–టీచర్ మీటింగ్లను (మెగా %ుూవీ%లు) వేడుకగా నిర్వహించాలన్నారు. మెగా పి టి ఎం తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు వారధి, తద్వారా ప్రతి పిల్లవాడికి ఫలితాలను మెరుగుపరచడానికి ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులుకలిసిపనిచేయడానికి వీలు కల్పిస్తుందన్నారు.

# మామిడి రైతులపై మాట్లాడే హక్కు వైసీపీకి లేదు

**గంగాధర నెల్లూరు** : మామిడి రైతుల గురించి మాట్లాడే అర్హత వైసిపి పార్టీకి లేదని జిల్లా టిడిపి కార్యదర్శి కృష్ణమ నాయుడు, మాజీ మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్ యాదవ్



అన్నారు. గంగాధర నెల్లూరు మండలంలో మీడియాతో మాట్లాడుతూ రైతులను ఆదుకోవడానికి ప్రత్యేకంగా టన్నుకు 4000 రూపాయలను అందించిన ఘనత టిడిపి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. వైసిపి నాయకులు మామిడి రైతులపై అనవసరమైన మాటలు చేయడం తగదని అన్నారు. గత ప్రభుత్వంలో వైసిపి ఎన్నడూ రైతులకు మేలు చేయలేదని మండిపడ్డారు. నేడు మామిడి రైతులను ఆదుకోవాలని అనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో వ్యవసాయశాఖ మంత్రి అచ్చేన్నాయుడు ఆధ్వర్యంలో రైతులను ఆదుకునే కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. వైసిపి నాయకులు రైతులపై అనవసర మాటలు మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లేపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కుక్కలకు ఉచితంగా యాంటీ రేబిస్ వ్యాక్సిన్

**పెనుమూరు** :– జూలై ఆరవ తేదీ ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని పశువైద్యశాల మరియు సాతంబాకంలోని పశువైద్యశాలలో ఆదివారం



పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటీ రేబీస్ వ్యాక్సిన్ వేస్తామని మండల పశు వైద్యాధికారి సుబ్రహ్మణ్యం తెలిపారు.కావున మండలంలో కుక్కలను పెంచుకుంటున్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# నేషనల్ లోక్ ఆధాలత్ ద్వారా రూ.1,24,79,075/- సెటెల్డ్

**పాకాల** : తిరుపతి జిల్లా పాకాల మండలం స్థానిక కోర్టు నందు పి.పూర్ణిమా దేవి, జూనియర్ సివిల్ జడ్జి కమ్–చైర్ పర్సన్ ఆధ్వర్యంలో సభ్యుడు: జి. చంద్ర మోహన్, అడ్వకేట్ సమక్షంలో పాల్గొన్నవారు: జి.గురు స్వామి నాయుడు, జి.చంద్ర మోహన్, డి.సుబ్రమణ్యం రెడ్డి, బి.సి.రెడ్డప్ప నాయుడు, జే.ఎం.గౌరీశంకర్ రాజు, ఎన్.మధుసూదన్ రెడ్డి, ఏ.పి.పి సునీల్ పోలీసు



అధికారులు పాకాల సిఐ మరియు కల్లూరు సిఐ పాల్గొని శనివారం నేషనల్ లోక్ ఆధాలత్ నిర్వహించారు. లోక్ ఆధాలత్ లో ఉన్న మొత్తం క్రిమినల్, సివిల్, చిన్న కేటగిరీ మరియు బ్యాంక్ కేటగిరీలో ఉన్న మొత్తం 75 కేసులను పరిష్కరించారు. ఈ కేసులకు గాను సెటెల్డ్ అయినా అమౌంటు రూ.1,24,79,075/- ఒక కోటి ఇరవై నాలుగు లక్షల డెబ్బై తొమ్మిదివేల డెబ్బై ఐదు రూపాయలు సెటెల్డ్ చేసామని తెలిపారు.

# మామిడి కి ?12 చెల్లింపుకు కట్టుబడినందుకు ధన్యవాదములు

### సరఫరా చేసి 14 రోజులైన రైతు బిల్లులు చెల్లించాలి.. జూలై 22 న ఘనంగా ప్రపంచ మామిడి దినోత్సవం

### సియం హామీని నిలబెట్టండి...మామిడి రైతుల సంక్షేమ సంఘం..

**తిరుపతి** : రాష్ట్ర ప్రభుత్వం మామిడి రైతాంగానికి కచ్చితంగా కిలో కు ?12 గిట్టుబాటు ధర చెల్లిస్తుందని సియం హామీ ఇవ్వడం పట్ల చిత్తూరు జిల్లా మామిడి రైతుల సంక్షేమ సంఘం హర్షం వ్యక్తం చేసింది..శని వారం చిత్తూరు ఎస్టీయు కార్యాలయం లో మామిడి రైతుల సంక్షేమ సంఘం కమిటీ సమావేశం సంజీవ రెడ్డి అధ్యక్షతన జరిగింది.. ఈ సమావేశం లో పాల్గొన్న ఆనంద్ నాయుడు,, డా. టి. జనార్ధన్ లు మాట్లాడుతూ కుప్పం లో జరిగిన సమీక్షా సమావేశం లో ముఖ్యమంత్రి 12?(8o4)అమలు జరిగి తీరుతుందని ఘంటా పధం గా తెలియజేయడంతో మామిడి రైతులకు ఎంతో ఊరట కల్గుతోందని పేర్కొన్నారు..పల్ప్ ఫ్యాక్టరీ లకు సైతం జిఎస్టి తగ్గించేందుకు ప్రభుత్వం సమ్మతించినందున ఇకపై రైతులను ఇబ్బందులకు గురిచేయ వద్దని హితవు పలికారు. ఫ్యాక్టరీ లకు మామిడి సరఫరా చేసి,14 రోజులు దాటినందున రైతులకు సత్వరం బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.. వ్యయసాయ పనులు ప్రారంభం అయినందున ప్రస్తుతం పెట్టుబడులు రైతుకు ఎంతో అవసర మని తెలిపారు.జిల్లా యంత్రాంగం ముఖ్యంగా కలెక్టర్ జోక్యం చేసుకొని బిల్లులు చెల్లించేదుకు పూను కోవాలని వారు కోరారు.. పర్మిట్ల మంజూరు లో రాజకీయ జోక్యం మాని ప్రాధాన్యత క్రమం పాటించాలని కోరారు..ఈ సంవత్సరం జూలై 22 న ప్రపంచ మామిడి దినోత్సవం ఘనంగా నిర్వహించాలని కమిటీ తీర్మానం చేసినట్లు తెలిపారు.. ఈ సమావేశం నకు,, పలువురు ప్రముఖులు శాస్త్రజ్ఞులను ఆహ్వానిస్తున్న ట్లు పేర్కొన్నారు..ఈ సమావేశం లో కమిటీ కన్వీనర్ లు,, హరిబాబు చౌదరి, ఉమాపతి నాయుడు,, మునిరత్నంనాయుడు, మునీశ్వర్ రెడ్డి,, త్యాగరాజు రెడ్డి,, భారతి,చెంగల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక

### జాతీయ లోక్ అదాలత్ లో ఉచిత సత్వర సమన్యాయం పొందవచ్చును : జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఎం.ఎస్.భారతి

**చిత్తూరు** : నేషనల్ లోక్ అదాలత్ 05.07.2025 న నిర్వహణకు ఏర్పాట్ల పై సర్వరకాల కేసుల పరిష్కారానికై ప్రత్యేక లోక్ అదాలత్ శనివారం నిర్వహించడం జరిగింది. గౌరవనీయ న్యాయసేవా అథారిటీ, న్యూఢిల్లీ (NALSA) మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవా సంస్థ, హైదరాబాద్ (APSLSA) ఆదేశాల మేరకు, దేశవ్యాప్తంగా నేడు నేషనల్ లోక్ అదాలత్ నిర్వహించబడుతోంది. వివిధ రకాల కేసుల పరిష్కారాన్ని లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టబడింది.

**పరిష్కారానికి గుర్తించిన కేసుల విభాగాలు:** 1. క్రిమినల్ కంపౌండబుల్ కేసులు 2. చెక్ బౌన్స్ కేసులు (N.I. చట్టం సెక్షన్ 138 ప్రకారం)
3. బ్యాంకు రికవరీ కేసులు 4. MACT (విమాన/వాహన ప్రమాద నష్ట పరిహారం) కేసులు 5. వైవాహిక వివాదాలు 6. కార్మిక సంబంధిత కేసులు 7. భూమి స్వాధీనం కేసులు 8. విద్యుత్ మరియు నీటి బిల్లులు (దొంగతనం కేసులు తప్పించి) 9. జీతభత్యాలు, పెన్షన్ లభించే సేవా సంబంధిత అంశాలు 10. రెవెన్యూ కేసులు 11. ఇతర సివిల్ కేసులు (అద్దె, హక్కులు, ఇంజంక్షన్, ప్రత్యేక నిష్పత్తి మొదలైనవి) 12. ఇతర కేసులు ఈ నేషనల్ లోక్ అదాలత్ చిత్తూరు జిల్లాలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (DLSA), చిత్తూరు మరియు 13



మండల లీగల్ సర్వీసెస్ కమిటీల వద్ద నిర్వహించబడుతోంది. వేదికలు: తిరుపతి, మదనపల్లె, శ్రీకాళహస్తి, పీలేరు, పుత్తూరు, పుంగనూరు, పలమనేరు, పాకాల, కుప్పం, వాయలపాడు, సత్యవేడు, నాగరి, తంబళ్లపల్లె. కేసుల గణాంకాలు (చిత్తూరు జిల్లా) : మొత్తం గుర్తించిన కేసులు: 8861 సివిల్ మరియు క్రిమినల్ కేసులు: 5678 ప్రీ లిటిగేషన్ కేసులు: 3183 అమలులో భాగంగా :ఇప్పటివరకు 80 సమీక్షా సమావేశాలు నిర్వహించబడ్డాయి. న్యాయమూర్తులు, పోలీసు అధికారులు, ఇన్సూరెన్స్ కంపెనీలు, బ్యాంకులు, రెవెన్యూ శాఖ, కార్మిక శాఖ, మున్సిపల్ శాఖ, చిట్ ఫండ్ సంస్థలు, విద్యుత్, BSNL అధికారులు, పంచాయతీ రాజ్ శాఖ, న్యాయవాదులు అధికారులు పాల్గొన్నారు. 260 ప్రీ–లోక్ అదాలత్ సమావేశాలు నిర్వహించబడ్డాయి. వాటిలో ఇప్పటివరకు 258 కేసులు పరిష్కరించబడ్డాయి.నేడు (05.07.2025):మొత్తం 34 లోక్ అదాలత్ బెంచీలు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేయబడ్డాయి.గత లోక్ అదాలత్ (08.03.2025) వివరాలు:మొత్తం పరిష్కరించిన కేసులు : 8317,క్రిమినల్ కేసులు : 7906 (1612 o 6294 STC కేసులు) MACT కేసులు: 35 సివిల్ కేసులు: 262 ప్రతిపక్షాలకు మంజూరైన మొత్తం: ?21,24,10,009/- ప్రీ లిటిగేషన్ కేసులు: 114, పరిష్కరించబడి ?3,21,46,425/- మంజూరు చేయబడింది. ఈ నేషనల్ లోక్ అదాలత్ ద్వారా, ప్రజలకు వేగవంతమైన, ఖర్చులేని న్యాయ సేవలందించాలనే లక్ష్యంతో, అన్ని విభాగాల్లో కేసుల పరిష్కారం సాధించడమే ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

APTEL 2022/16169
టుడే పల్లె సాక్షి
కడప
అన్నమయ్య
తిరుపతి

# సుపరిపాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం..

## డిసిసి బ్యాంకు చైర్మన్ మంచూరు సూర్య నారాయణ రెడ్డి

**అట్లూరు, జూలై :07:** పల్లె సాక్షి కడప జిల్లా అట్లూరు మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించారు. అందులో భాగంగా సోమవారం 6 వ రోజు అట్లూరు మండలం కమలకూరు పంచాయతీ పరిదిలోని వలస పాలెం గ్రామములో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు గురించి వివరించడం జరిగింది. అలాగే ప్రజల సమస్యలు తెలుసుకుని సంబంధిత అధికారులకు వెంటనే పరిష్కరించమని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిసిసిబ్యాంక్ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలో సి ఎం చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎటువంటి సమస్యలు లేకుండా సుపరిపాలన అందిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ తో పాటు,మండలంలోని టిడిపి పార్టీ నాయకులు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో

# మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ,ఎమ్మెల్యే పుట్టా

**మైదుకూరు, జూలై :07:** పల్లె సాక్షి కడప జిల్లా మైదుకూరులో సోమవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ,ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా వారు ఇంటింటికి తిరిగి ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం పెన్షన్లు ఇస్తున్నాం. అర్హులైన ప్రతి ఒక్కరికి ఉచిత సిలిండర్లు ఇస్తున్నాము ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనమిస్తున్నాం.ప్రజల కళ్ళల్లో ఆనందం చూస్తున్నాము. అన్నదాత సుఖీభవ కూడా త్వరలోనే అందించబోతున్నాం. ఎన్నికల వరకే రాజకీయాలు అని మా నాయకుడు చంద్రబాబు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తు న్నాం. గత వైసిపి ప్రభుత్వం విడతల వారిగా 250 రూపాయలు ఇస్తే మేము చెప్పిన పెన్షన్లు పెంచి ఇచ్చాం.మళ్లీ ప్రజల్లోకి వస్తాం అంటున్న వైసీపీ నాయకులు వారికి ఆ అర్హత లేదు. 11 మంది ఎమ్మెల్యేలు ప్రభుత్వ జీతం తీసుకుని అసెంబ్లీ కి రాకుండా మమ్మల్ని విమర్శిస్తున్నారు.వైయస్ జగన్ అర్హుడు కాదనే ప్రతిపక్ష హోదా కూడా ప్రజలు ఇవ్వలేదు.గంజాయి అమ్మినవాళ్లను రౌడీలను పరామర్శిస్తూ జగన్ ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొడుతున్నారు. ప్రజల మద్దతుతో వచ్చిన పార్టీ కూటమి పార్టీ..ఆనాడు పరిశ్రమలు పారిపోయాయి నేడు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయి..ఆగస్టు 15వ తారీకు నుండి సోదరీమణులకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం ఇస్తున్నాం.. రాజధాని లేని రాష్ట్రానికి రాజధానిని పరుగులు పెట్టేలా చేస్తున్నాం.. అన్యాయంగా అన్నా క్యాంటీన్లు మూసేశారు..విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులను లోకేష్ తీసుకొచ్చారు....







## విద్యార్థులు మంచి చదువులు

# చదువుకోవాలి

### విద్యార్థులకు కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

### విద్యార్థులకు కిట్లు పంపిణీ కార్యక్రమంలో ఇరుపాటి నాయకులు

**పెద్దకడబూరు జూలై 7 (పల్లెసాక్షి ):** పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నకడుబూరు గ్రామంలో ఎంపీపీ స్కూల్ విద్యార్థులకు గ్రామ అధ్యక్షులు సొసైటీ మెంబర్ ఎంజి.నరసన్న ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల



ప్రధానోపాధ్యాయుడు యువరాజు, బ్యాగులు, బట్టలు, షూస్, బెల్టు లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్బంగా విద్యా ర్థిని విద్యార్థులకు తెలియజేస్తూ కూటమి ప్రభుత్వం విద్యార్థులకు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం చాలా సంతోషకరమని విద్యార్థులు కూడా ఉన్నత చదువు చదువుకొని తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు, మన గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలను తీసుకొని రావాలని విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగరాజు,ఉప సర్పంచ్ హనుమంత రెడ్డి,స్కూల్ చైర్మన్ కంపాటి లక్షన్న,వైస్ చైర్మన్ వీరారెడ్డి,పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీధర్, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు యం జి.నరసన్న,కలగట్ల లక్ష్మన్న, గౌళ్ళ నల్లారెడ్డి,కల్లు లక్ష్మన్న,బోజరాజు, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళుతున్న గ్రంథాలయ అధికారిణికి ఘన సన్మానం

**వెల్దుర్తి జులై 7 పల్లె సాక్షి)** మండల కేంద్రమైన వెల్దుర్తి గ్రంథాలయ అధికారిణి కవిత బాయి బదిలీపై గూడూరుకు వెళుతుండంతో వెల్దుర్తి గ్రంధాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమెను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వెల్దుర్తి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సాయి ప్రసాద్ మాట్లాడుతూ వెల్దుర్తి గ్రంథాలయాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ గ్రంథాలయంగా తీర్చిదిద్దడం లో తన వంతు చిత్తశుద్ధితో గ్రంథాలయ అధికారిణి కవిత బాయి కృషి చేశారని గ్రంథాలయ కేంద్రంగా దాదాపుగా 350 కార్యక్రమాలను ఆమె ఇక్కడ పనిచేసిన కాలంలో గ్రంథాలయంలో నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జడ్పిటిసి సుంకన్న మాట్లాడుతూ వెల్దుర్తి గ్రంథాలయ అధికారిణి కవిత బాయి ఎంతోమంది నిరుపేదలకు, వృద్ధులకు స్వచ్ఛంద సేవ సంస్థలతో కలిసి సేవ చేశారని ఆమె బదిలీపై వెళ్లడం తీరని లోటు అని తెలిపారు. సత్యసాయి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గఫూర్ మాట్లాడుతూ ఎన్నో చోట్ల మినీ గ్రంథాలయాలు ఏర్పాటు చేసి పుస్తకాలను నేరుగా ప్రజలకు అందించిన ఘనత కవితా భాయి కి దక్కుతుందని అందరికీ స్ఫూర్తి కలిగించేలా విద్యార్థులకు గ్రంథాలయ వారోత్సవాలు వేసవి శిక్షణ శిబిరాలలో నే కాకుండా సొంతంగా ఎన్నో బహుమతులను ఇచ్చి ప్రోత్సహించారని తెలిపారు. వైద్యం గిడ్డయ్య సాహితీ పురస్కార కమిటీ అధ్యక్షులు వైద్యం రామానాయుడు మాట్లాడుతూ కవితా బాయి లాంటి అధికారులు చాలా అరుదుగా ఉంటారని చిత్తశుద్ధితో తమ వృత్తినే దైవంగా భావించి కృషి చేస్తారని ఆమె ఎక్కడ ఉన్నా అక్కడ సేవా కార్యక్రమాలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. న్యాయవాది షేక్షావలి మాట్లాడుతూ సేవ చేస్తే అంతకంత డబ్బు తిరిగి వస్తుందని కవితా బాయి లాంటి అధికారులు ఈ దేశానికి ఎంతో అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సాయిప్రసాద్, గ్రంథాలయ అధికారిణి కవిత బాయి, తోటమ్మ జడ్పిటిసి సుంకన్న, సత్య సాయి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు గఫూర్, వైద్యం గిడ్డయ్య సాహితీ పురస్కార కమిటీ అధ్యక్షులు వైద్యం రామ నాయుడు, న్యాయవాది శేక్షావలి, జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు అమీర్ భాష, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికుల సమస్యలను

# పరిష్కరించాలి-ఏఐటీయూసీ

### కనీస వేతనం 35 వేల రూపాయలు ఇవ్వాలి,

### ఏఐటియుసి బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్,

**బద్వేలు, జులై :07:** పల్లె సాక్షి ప్రతినిధి రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటియుసి ఇచ్చిన పిలుపు మేరకు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గుర్రయ్య అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ ధర్నాని ఉద్దేశించి ఏఐటీయూసీ బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్ మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం అవుతున్న ఇంతవరకు మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీనికూడా నెరవేర్చలేదని గత ప్రభుత్వంలో విభజించు పాలించు అనే విధంగా పారిశుద్ధ్య కార్మికులకు ఒక రకమైన వేతనం ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు ఇంకొక విధంగా ఇచ్చారు. అయితే ఉన్నటువంటి కార్మికులు అందరూ కూడా మున్సిపాలిటీని నమ్ముకుని పని చేస్తున్నారని ఈరోజు నిత్యవసర వస్తువుల ధరలు అనుకూలంగా కూడా వేతనాలు ఇవ్వకపోవడం సిగ్గుచేటని వారన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు మున్సిపాలిటీలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడికి అందించాలని, అలాగే మున్సిపాలిటీలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడ్ని పర్మినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈనెల 11వ తేదీన కలెక్టరేట్ కార్యాలయం ఎదుట జరగబోయే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నరసింహులు, శ్రీనివాసరాజు,ఆదినారాయణ, వెంకట్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, దేవా శ్రీనివాసులు, నరసయ్య, బాబి,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర వైఎస్ఆర్సిపి సంయుక్త కార్యదర్శిగా

# వెంకటేశ్వర రెడ్డి నియామకం

**బెల్లంకొండ జులై 7,పల్లె సాక్షి,** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి గుంటూరు జిల్లాలో పలువురిని రాష్ట్ర సంయుక్త కార్యదర్శిలుగా ఆదేశాలు వెలువడిన సంగతి విధాతమే... పెదకూరపాడు నియోజకవర్గం బెల్లంకొండ మండలం మాచాయపాలెం గ్రామానికి చెందిన చన్నపరెడ్డి వెంకటేశ్వర రెడ్డిని అధిష్టానం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమించడంతో న్యూ చిట్యాల గ్రామ సర్పంచ్ బి.నరసింహ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.పదవులు కాకుండా పార్టీ గెలుపు కృషికి అహర్నిశలు కష్టపడిన వెంకటేశ్వర రెడ్డి అన్నను రాష్ట్ర నాయకత్వం గుర్తించి ఇంతటి బాధ్యతను అప్పగించిందన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకర్రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో న్యూ చిట్యాల గ్రామ వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## కార్యకర్త మృతి...

# పార్టీకి తీరని లోటు

**బెల్లంకొండ జులై 7,పల్లె సాక్షి,** మండలంలోని వెంకటాయపాలెం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త ఎం.ఏడుకొండలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఉంటూ సోమవారం మృతి చెందారు.ఏడుకొండలు మృతి పార్టీకి తీరని లోటని రాష్ట్ర టిడిపి మైనారిటీ ప్రధాన కార్యదర్శి పిఎస్కే మస్తాన్ షరీఫ్ అన్నారు.ఈ సందర్భంగా ఏడుకొండలు మృతదేహాన్ని మండల పార్టీ నాయకులు సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఏడుకొండలు కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నల్ల మేకల లక్ష్మీనారాయణ అక్కల వెంకటరామిరెడ్డి వర్ల వెంకటేశ్వర్లు బెల్లంకొండ సర్పంచ్ సముద్రం వెంకటాయపాలెం సర్పంచ్ శీను నాయక్ గ్రామ నాయకులు శ్రీరామ్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మొహరం పండుగ వేడుకలు

### భారీగా తరలివచ్చిన భక్తజనం

### చవిడిల వద్ద బందోబస్తు

**బెల్లంకొండ జులై 7,పల్లె సాక్షి,** మండలంలోని పాపాయపాలెం న్యూ చిట్యాల బెల్లంకొండ వన్నాయపాలెం నందిరాజుపాలెం వెంకటాయపాలెం గ్రామాల్లో మొహరం పండుగ వేడుకలు



ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.పీర్ల చావిడిల వద్ద ప్రతిష్ఠించి ఉన్న పీర్ల వద్ద భక్తులు ఫాతేహాలు జరుపుకొని ప్రసాదాలు పంచిపెట్టారు.పీర్లు ప్రతిష్ఠించిన ప్రాంతాల వద్ద ఆదివారం అర్ధరాత్రి భక్తులు అగ్నిగుండం ప్రవేశం చేశారు.అనంతరం సోమవారం తెల్లవారుజాము వరకు పీర్లలతో గ్రామంలో ఊరేగింపు జరిపారు. అనేకమంది పంజాలను తీసుకువచ్చి పీర్ల వద్ద దర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. పంజాలు ప్రతిష్టించిన ప్రాంతాలలో ముస్లింలతో పాటు హిందువులు సైతం వచ్చి ప్రార్ధనలు జరిపి మొహరం పండుగ వేడుకల్లో పాల్గొని మత సామరస్యానికి ప్రత్యేకగా నిలిచారు.పీర్ల చావిడిల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై,డి.ప్రవీణ్ డ్రోన్ కెమెరా ద్వారా ప్రాంతాన్ని పరిశీలించి బందోబస్తు నిర్వహించారు.ఈ పండుగ వాతావరణం లో యువకులు వేషధారణలు ఆకట్టుకున్నాయి.

# చిన్న వ్యాపారస్తులకు సుంకం రద్దు చేయాలి ..సిపిఐ

### కొత్తగా పాడిన టెండర్లను రద్దు చేయాలి...గ్రామపంచాయతీ కార్యాలయంలో అవినీతిని అరికట్టాలి.

**వెల్దుర్తి జులై 7 పల్లె సాక్షి)** వెల్దుర్తి పట్టణంలోని గత కొన్ని సంవత్సరాల నుండి వీధి బండి తోపుడు బండి గంప వ్యాపారస్తులకు సుంకం రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా లిసిపిఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టి కృష్ణలి మాట్లాడుతూ పట్టణంలోని గత కొన్ని సంవత్సరాలు నుండి ఐదువందల కుటుంబాలు జీవన ఉపాధి కోసం తోపుడు బండి అరటి బండి చికెన్ షాపులు టీ స్టాపులు బజ్జీల బండ్లు కూరగాయల బండ్లు పూల అంగళ్లు గోపి బండ్లు పెట్టుకొని వీధి రోడ్లపైన బ్రతుకుతున్న వాళ్ళ రక్తాన్ని రోజురోజుకు సుంకం వసూలు చేసే వాళ్ళు దౌర్జన్యంగా నువ్వు సుంకం ఇస్తావా ఇవ్వవా లేకపోతే నీ అంతు చూస్తా అంటూ భయబ్రాంతులకు గురి చేస్తున్నారు ఆదివారం వస్తే మరొక సుంకం రెండు వందలు వసులు చేస్తున్నారు తక్షణమే మార్కెట్లో దౌర్జన్యంగా సుంకాళ్ళు వసూలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. వెల్దుర్తి పట్టణంలో రోడ్డుపైన బతుకుతున్నటువంటి చిన్న వ్యాపారస్తులకు సుంకం రద్దు చెయ్యాలి కొత్తగా పాడిన టెండర్లను రద్దు చేయాలి లేనిపక్షంలో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో చిన్న వ్యాపార స్తుల సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు, కార్యద ర్శి అనీలు, నాయకులు భాష. సిపిఐ మండల నాయకులు శివ, తదితరులు పాల్గొన్నారు



APTEL 2022 / 16169
టుడే పల్లె సాక్షి
కర్నూలు నంద్యాల

# ముగిసిన మొహరం వేడుకలు

**వెల్దుర్తి జులై 7 పల్లె సాక్షి** మండలంలో పలు గ్రామాలలో మొహరం వేడుకలు నేటితో ముగిశాయి. వెల్దుర్తిలో మొహరం వేడుకలు ఘనంగా నిర్వహించినారు. దప్పుల శబ్దంతో



చిందులు వేసుకుంటూ పీర్ల స్వాముల ముందర చిందులు వేసుకుంటూ భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని పీర్ల స్వాములకు బొరుగులు చల్లుతూ వీడుకోలు పలికారు. సాములు పీర్ల చావుడుల నుండి సాయంత్రం 5 గంటలకు గ్రామంలోకి వచ్చి పురవీధుల గుండా స్వాములు వెళుతూ వారి ముందర ప్రజలు చిందులు వేసుకుంటూ పురవీరులకుండా వెళ్లారు చివరకు వంక దగ్గరకు వెళ్లి ముగింపు చేశారు. ముస్లింలు హిందువులు కలిసిమెలిసి ఈ పండుగను జరుపుకున్నారు. వెల్దుర్తి అశోక్ భారీ బందోబస్తు నిర్వహించినారు ఏ అవంతినే సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా మొహరం పండుగ పోలీసులు జరిపారు.

# ముగిసిన మొహరం వేడుకలు

**ఉయ్యాలవాడ, జూలై 7:( టుడే పల్లె సాక్షి)** కుల మతాల కతీతంగా జరుపుకునే మొహరం పండుగ వేడుకలు మండలంలో ముగిసాయి. ఈనెల రెండవ తేదీన మండల





కేంద్రం ఉయ్యాలవాడతో పాటు మాయలూరు, బోడెమ్మనూరు, పడిగెపాడు, రూపనగుడి, హరివరం, ఆర్. పాంపల్లె, అల్లూరు, తదితర గ్రామాల్లో కొలువుదీరిన పీర్లను ప్రత్యేక అలంకరణ గావించారు. చిన్న సరిగెత్తు, మధ్య సరిగెత్తు, పెద్ద సరిగెత్తు పండుగను మూడు రోజుల పాటు ఆనవాయితీగా నిర్వహించడం జరిగింది. చివరి రోజు సోమవారం సాయంత్రం పీర్లను ప్రత్యేక గుమటాలలో అమర్చి గ్రామోత్సవం అత్యంత వైభవంగా, మంగళ వాయిద్యాలు, వివిధ రకాల సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తూ కుందూనదిలో నిమజ్జనం చేశారు.

# ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వద్దు

**ఉయ్యాలవాడ, జూలై 7:( టుడే పల్లె సాక్షి)** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలపై ఏ ఒక్కరు నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు



పరిష్కరించేందుకు చొరవ చూపాలని తహశీల్దార్ సువర్ణాదేవి, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హాజరైన మండల స్థాయి అధికారులకు నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి రైతు పొలాలకు సంబంధించి కొలతలు వేసేందుకు, భూ వివాదాలు పరిష్కరించాలంటూ, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, జనన మరణ సర్టిఫికెట్ల కోసం అధికారులకు వినతి పత్రాలను సమర్పించారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సౌభాగ్య పేడరంగుపై పూర్తిగా నిషేధాన్ని ప్రకటిస్తూ రెండు మాసాల క్రితం ఆదేశాలు జారీ చేసిందన్నారు. అయినప్పటికీ గ్రామాల్లో వీటి వినియోగం కొనసాగుతుండడం ఆందోళన కలిగించే విషయమన్నారు. ఇటీవల ఇద్దరు మహిళలు పేడ రంగు తాగి మృత్యువాత పడ్డారు. మరోసారి ఇలాంటి సంఘటనలు గ్రామాల్లో పునరావృతం కాకుండా పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు ప్రత్యేక నిఘా ఉంచి, దుకాణాలు తనిఖీ నిర్వహించి విక్రయాలను నిలుపుదల చేయాలని వారిని ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## కడప మృత్యుంజయ కుంట శివాలయాన్ని అభివృద్ధి చేస్తాం..

**ఎమ్మెల్యే మాధవ రెడ్డి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, శ్రీనివాసరెడ్డి**

**కడప బ్యూరో, జూలై :07: పల్లె సాక్షి** కడప నగరంలోని మృత్యుంజయ కుంట శివాలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నామని కడప ఎమ్మెల్యే,



ప్రభుత్వ విప్ రెడ్డప్పగారి మాధవి రెడ్డి, మరియు టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు,టిడిపి కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్ప గారి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సోమవారం వారు మృత్యుంజయ కుంట శివాలయాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేవాదాయశాఖ అధికారులు, ఆలయ కమిటీ సమన్వయంతో శివాలయం అభివృద్ధి పనులను వేగవంతం చేసి భక్తులకు మరింత సౌలభ్యం, సౌకర్యం కల్పించాలన్న ఉద్దేశంతో అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.

### శిరిడి సాయిబాబాను దర్శించుకున్న ఎమ్మిగనూరు నియోజకవర్గ...

# వైయస్ఆర్ సి.పి ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక

## వైఎస్సార్ పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ గారు







**ఎమ్మిగనూరు, జులై,07,టుడే పల్లెసాక్షి** పట్టణంలోని 29 వార్డ్ (శిల్పా స్టేట్) లో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆశ్రమాన్ని దర్శించుకుని సంధ్య హారతి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ సి.పి ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారు,మరియు పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ గారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: శ్రీ షిరిడి సాయిబాబా ఆశ్రమా అభివృద్ధికి సహకరిస్తానని ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ సి.పి ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారు,మరియు పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ



నీలకంఠ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు లతా రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు, నియోజవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు విశ్వనాథ రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి కోరిశెట్టి విశ్వనాథ్, సీనియర్ నాయకులు పాల శ్రీనివాస్ రెడ్డి,ముస్లిం మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్, 2వార్డ్ ఇంచార్జ్ చంద్రమోహన్, 18వార్డ్ సోమేశ్,29 వార్డ్ ఇంచార్జ్ పామయ్య, జేరు బండి రఘువీరా, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ,తదితరులు పాల్గొన్నారు.

### తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న

# సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

**ఎమ్మిగనూరు జూలై 7పల్లె సాక్షి :** పట్టణంలోని 2వ వార్డులో ఎమ్మిగనూరులో గౌరవ శాసనసభ్యులు బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ. లో భాగంగా ప్రతి ఇంటికెళ్లి కరపత్రాలు ఇచ్చికూటమి ప్రభుత్వం అందించిన



అభివృద్ధి సంక్షేమ పథకా లు గురించి ప్రజలతో వారి సమస్యలు అడిగి వారు లబ్ధి పొందిన పలు సంక్షే మాలు అలాగే వారికి మరిన్నీ అభివృద్ధి ఫలాలు అందించే దిశలో ఏడాది లో జరిగిన సూపరి పాలన తొలి అడుగు. కార్యక్రమంలో భాగంగా పట్టణంలో ని 2 వార్డు లో పర్యటించి ఏడాది కూటమి ప్రభుత్వం లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ . రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి పై ప్రజల నుండి స్పందన లో ఇది మంచి ప్రభుత్వం అని వార్డు ప్రజలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో 2వార్డు పట్టణ అధ్యక్షుడు. మరియు తెలుగుదేశం కార్యకర్తలు ఇంచార్జ్ . సోమన్న తట్టే ఈరన్న మోనే తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు

## ప్రిన్సిపల్ వేధింపులతోనే నాభార్య ఆత్మ హత్యా యత్నం...

**కడప బ్యూరో,జూలై :07: పల్లె సాక్షి** వైస్సార్ కడప జిల్లాలోని వనిపెంట గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ వేధింపులు తాళలేక బయాలజీ టీచర్ ఆత్మహత్యాయత్నం



చేసుకొందని సమాచారం. ఇటీవల నిత్యం వివాదాల్లో వనిపెంట గురుకుల పాఠశాల నిలుస్తోంది. పాఠశాలలో బయాలజీ బోదిస్తున్న ఉపాధ్యాయ రాలు నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నట్లు ఆమె భర్త ఆరోపిస్తున్నారు.ఉపాధ్యాయరాలుని ఉద్యోగం నుంచి తీసేసి నిన్ను నా ఇంట్లో పని చేపిస్తా అంటూ ప్రన్సిపల్ వేధిస్తోందని బంధువుల ఆరోపణలు గుప్పిస్తున్నారు. ప్రతిరోజు టీచర్ కు చదువు చెప్పటం రాదంటూ ప్రన్సిపల్ వేధిస్తోందంటున్న బంధువులు.పాఠశాలలోని విషయాలను బయటకు చెప్తుందంటూ వేధించడంతో ఆత్మహత్యా యత్నం చేసుకొని అపస్మార్గ స్థితిలో బయాలజీ ఉపాధ్యాయరాలు ఉండగా చికిత్స కోసం స్థానిక ప్రభుత్వ వైదశాలకి తరలించారు. కాని అక్కడ ఉన్న వైద్యుల సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ కు తరలించిన బంధువులు.

# వైయస్ఆర్ సి.పి ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారిని మరియు పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ని ఘనంగా సన్మానించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

**కర్నూల్ జిల్లా బూత్ కమిటీ కార్యవర్గ సభ్యులు గా ఎన్నికైన బైలుప్పుల శివ భూషణ్ రెడ్డి**

**ఎమ్మిగనూరు జూలై 7 పల్లె సాక్షి** పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మిగనూరు వైయస్ఆర్ సి.పి ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారిని మరియు పార్టీ



సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ గారిని ఘనంగా సన్మానించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూల్ జిల్లా బూత్ కమిటీ కార్యవర్గ సభ్యులు బైలుప్పుల శివ భూషణ్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక గారి, పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివనీలకంఠ సహకారంతో ఈ పదవి దక్కిందని పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా కష్టపడతానని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోనెగండ్ల మండల అధ్యక్షులు వేముగొడు కృష్ణ రెడ్డి,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూల్ జిల్లా కార్యదర్శి టీ. కె. బందే నవాజ్, బైలుప్పుల యూత్,నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### పర్యావరణ పరిరక్షణ కోసం...

# ప్రతి ఒక్కరు చెట్లు నాటాలి- ఏబీవీపీ

**పోరుమామిళ్ల, జూలై :07: పల్లె సాక్షి** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) పోరుమామిళ్ల శాఖ ఆధ్వర్యంలో జులై 9వ తేదీన ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవాన్ని




పురస్కరించుకొని సోమవారం పోరుమామిళ్ల లోని వెంకటేశ్వర డిగ్రీ కళాశాల దగ్గర టిడిపి పోరుమామిళ్ల మండల యువనాయకులు కలవకూరి రమణ నాయుడు చేతుల మీదుగా చెట్లను నాటడం జరిగింది. ఈ సందర్భంగా యువ నాయకులు మాట్లాడుతూ ఏబీవీపీ లో విద్యార్థులు అందరూ పని చేయాలని పిలుపునిచ్చారు.ఏబీవీపీ విద్యార్థుల సమస్యల కోసమే కాకుండా సమాజ సేవలో కూడా ముందుండడం చాలా సంతోషకరమన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు చెట్లు నాటాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ అభిలాష్, రమణ,కార్తీక్,హర్ష,మోహన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రిషిత మృతి పై తల్లిదండ్రులకు అనుమానం ఉందని ఆవేదం వ్యక్తం

**ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారు మరియు పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ**

**ఎమ్మిగనూరు జూలై 7 పల్లె సాక్షి** పట్టణంలో ప్రభుత్వ పెద్ద ఆసుపత్రికి వెళ్లి ఏపీఆర్జేసీ కళాశాలలో నిన్న ఉరి వేసుకుని మృతి చెందిన రిషిత మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి,తల్లిదండ్రులను పరామర్శించి,ఆర్థిక సాయం చేసిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారు, పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ శ్రీమతి బుట్టా రేణుక గారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు మండలం బనవాసి ఏపీ ఆర్ జె సి కళాశాలలో ఇంటర్మీడియట్ ఫస్టియర్ చదువుతున్న నెల్లూరు జిల్లా వాసి రిషిత నిన్నటి దినమున కళాశాల బాత్ రూమ్ లో ఉరి వేసుకుని మృతి చెందడం జరిగింది. కానీ వారి తల్లిదండ్రులు చెప్పిన మాటలకు కళాశాల యాజమాన్యం చెప్పిన మాటలకు పొంత లేని విధంగా ఉందని,రిషిత ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు గురుకుల పాఠశాల హాస్టల్లో చదివిందని,పదవ తరగతిలో (600/531)మార్కులు సాధించిందని,ఏడో తరగతి నుండి పదవ తరగతి వరకు క్లాస్ లీడర్ గా ఉందని, చాలా మనోధైర్యంగా ఉంటుందని, కొత్తగా హాస్టల్లో చేరిన పిల్లలకు హోమ్ సిక్ ఉంటుంది, కానీ రిషిత ఐదు నుండి పదవ తరగతి వరకు హాస్టల్లో ఉంది కాబట్టి హోమ్ సిక్ ఉండదని ఆమె తల్లిదండ్రులు తెలిపారు అని హోమ్ సిక్ కాకుండా




ఇంకా ఏమైనా ఉందా అనేదానిపై పై అధికారులతో సమగ్ర విచారణ చేయించాలని ఆవేదము వ్యక్తం చేసిన శ్రమతి బుట్టా రేణుక బనవాసి ఏపీఆర్జేసీ కళాశాలను సందర్శించిన శ్రీమతి బుట్టా రేణుక గారు బుట్టా శివ నీలకంఠ కళాశాలలో చదువుతున్న ఫస్ట్ ఇయర్ రిషిత క్లాస్ రూమ్ విద్యార్థులతో మాట్లాడుతూ మీరు చాలా మనోధరంగా ఉండాలని, మీ పైన మీ తల్లిదండ్రులు చాలా ఆశలతో ఉంటారని, ఏ సమస్యలు వచ్చినా మనోధారంగా ఉండి మీపై అధికారులతో కానీ, మీకు సన్నితంగా ఉన్న ఉపాధ్యాయులతో గాని మాట్లాడి సమస్యని తీర్చుకోవాలని,క్షణికావేశలతో ఏ నిర్ణయాలు తీసుకోకూడదని, కళాశాలలో ఏ సమస్యలు ఉన్న మీరు తెలియజేయాలని, అలాగే ఇక్కడ చదువుతున్న విద్యార్థుల కోసం వచ్చిన తల్లిదండ్రులతోనూ మాట్లాడి మీరు మనోధైర్యంగా ఉండాలని, అలాగే కళాశాల అధికారులతో ఇక్కడ జరిగిన సంఘటన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్, జిల్లా అధికార ప్రతినిధి కే సునీల్ కుమార్, చేనేత జిల్లా అధ్యక్షులు ఎంకే శివప్రసాద్, జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్,పార్టీ నాయకులు పాల శ్రీనివాసరెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు, నియోజవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు విశ్వనాథ రమేష్, జిల్లా మేధావుల ఫోరం కార్యదర్శి అగ్రహారం నాగిరెడ్డి, జిల్లా బూత్ కమిటీ కార్యదర్శి బైలుప్పుల నాగభూషణ్ రెడ్డి, పట్టణ కార్యదర్శి రాముడు,18 వ వార్డు సోమేష్,ఫయాజ్, గౌస్ యూసఫ్, కొండాపూర్ ఖలీల్,విద్యార్థి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

APTEL 2022 / 16169
పల్లె సాక్షి
కర్నూలు
నంద్యాల

# విద్యార్థులకు కిట్లు పంపిణీ

**విద్యార్థులకు కిట్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎంపీపీ నరవ శశిరేఖ, స్కూల్ విద్యాకమిటి చైర్మన్ హనుమంతు**

**పెద్దకడబూరు జూలై 07 (పల్లెసాక్షి ):** పెద్దకడబూరు గ్రామంలోని స్థానిక ప్రాథమిక ఎంపీపీ (మెయిన్) పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఈరేష్ ఆధ్వర్యంలో సోమవారం మాజీ ఎంపీపీ నరవ శశిరేఖ, విద్యాకమిటి చైర్మన్ హనుమంతు విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతోనే పేద విద్యార్థులకు మెరుగైన విద్య లభిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులకు బ్యాగ్, బూట్లు,బట్టలు పంపిణీ



చేస్తుందని,దీని ద్వారా ప్రతి విద్యార్థి సమానం అనే భావన కలుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించి విద్యాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. విద్యార్థుల సమస్యకై తల్లిదండ్రులు వచ్చినా విద్యాకమిటి చైర్మన్ గా సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డీలర్ హనుమంతు,నాయకులు చెక్క లసుమన్న, నర్సింహులు,పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### అనారోగ్యానికి గురైన జగతప్ప నరసన్నను

# పరామర్శించిన నరవ

**పెద్దకడబూరు జూలై 7 (పల్లెసాక్షి ):** పెద్దకడబూరు గ్రామంలోని ఇటీవల అనారోగ్యానికి గురి అయిన తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు జగతప్ప నరసన్న ను





సోమవారం టీడీపీ రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి నరవ రమాకంతరెడ్డి పరామర్శిం చడం జరిగింది.ఈ సందర్భం గా ఆయన తెలియజేస్తూ మీ ఆరోగ్యం పట్ల అన్ని విధాలుగా మేము తోడుంటా మని జగతప్ప నరసన్న కు కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. అనంతరం ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండి తొందరగా కోలుకోవాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లికార్జున,సొసైటీ చైర్మన్ మీసేవ అంజినయ్య,బొగ్గుల నరసన్న, కుటుంబ సభ్యులు ఏఈ ఆంజినేయ, తదితరులు పాల్గొన్నారు.

### దళితులపై దాడి చేసిన వారిని

# కఠినంగా శిక్షించాలి

**ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్...**

**పెద్దకడుబూరు జూలై 7 (పల్లెసాక్షి ):** మండల పరిధిలోని హెచ్.మురవణి గ్రామానికి చెందిన దళిత వ్యక్తి మొహోరం పండగ వేడుక సందర్భంగా వెంకటరాముడు వెల్లి నెను





కూడ సావసోను ఆడతానంటే అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు తిరస్కరించి నానా దుర్భాషలాడి,కులం పేరుతో దూషించి నీవు ఎలా ఆడతావు అంటూ చొక్కా పట్టుకొని ఘర్షణ పాల్పడ్డారని మరియూ కర్రలతో హత్యాయ త్నానికి ప్రయత్నించా రు. వెంకట రాముడు పై హత్యాయత్నానికి ప్రయత్నించిన వారిని అలాగే కులం పేరుతో దూషించిన వారిని చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించి వారి పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు నేపాల్ డిమాండ్ చేశారు. ఆదివారము ఎమ్మిగనూరు ప్రభుత్వ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నటువంటి వెంకట రాముడిని కలసి ధైర్యంగా ఉండాలని అధైర్య పడద్దని మీకు ఎల్లప్పుడూ ఏపీ ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని మీకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని వారికి ధైర్యాన్నిచ్చి పరామర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు నెపాల్,ఆదాము మాట్లాడుతూ ఎస్సీలపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని జిల్లా అధికారులను వారు కోరారు. లేని యెడల కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దళిత సంఘాలను కలుపుకుని భారీ సంఖ్యలో దళితులంతా ఏకమై ధర్నాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు రోగన్నా, సంసోను, యోహాను, సామేలు,భాస్కర్,ఆదాము, సీమొను,తదితరులు పాల్గొన్నారు.

### కూటమి ప్రభుత్వం ప్రతి హామీని

# అమలు చేస్తాం..టిడిపి

**ఏడాది కాలంలోనే 70% హామీలు అమలు చేసిన ఘనత టిడిపి దే........ ...**

**సుపరిపాలనలో తొలి -అడుగు కార్యక్రమములో తెదేపా నాయకులు వెల్లడి**

**పెద్దకడుబూరు జూలై 07 (పల్లెసాక్షి ):** పెద్దకడబూరు మండల పరిధిలోని హెచ్. మురువణీ గ్రామంలో సోమవారం గ్రామ టిడిపి అధ్యక్షుడు ఈడిగ సత్యన్నగౌడు





అద్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు కలసి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలు గురించి ప్రజలకు వివరిస్తూ అడిగి తెలుసుకున్నారు. గతంలోఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని దశల వారీగా పూర్తి స్థాయిలో ఏడాది కాలంలోనే అమలు చేస్తున్నామని,ఇంకా 4 ఏళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడమే మా కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యం అని తెలియజేస్తూ త్వరలోనే రోడ్డు సమస్యలను పరిష్కరిస్తామని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘం అధ్యక్షులు సత్య గౌడ్, టిడిపి నాయకులు యూనిట్ ఇంచార్జ్ దుమ్మల శివ,ఎద్దుల శివ,బూత్ ఇన్చార్జులు హై స్కూల్ చైర్మన్ జింకల దస్తగిరి, నరసయ్య, జములన్న, రామలింగ,శ్రీనివాసులు, యువ నాయకులు నరసింహ రామమూర్తి,గోవిందు,గోషి నాగరాజు,బలరాం,ఫీల్డ్ అసిస్టెంట్ చెన్న కేశవ,వెంకటేష్, రామక్రిష్ణ, వీరేష్,ఈరన్న,టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత భక్తిశ్రద్ధలతో...

# మొహర్రం పండుగ వేడుకలు

**అగ్ని గుండాలలో నడిచిన పీర్ల దేవుళ్ళు**

**పెద్దకడబూరులో గుమిటీలయ్య అశేష జనవాహిని మధ్య అగ్నిగుండంలో వెళ్లిన హుస్సేన్ తాత**

**పీకలబెట్టా గ్రామంలో గుండంలో రొట్టెలు కాల్చిన జుబేర్ తాత...ఆయా గ్రామాలలో వింత ఆచారంతో మొహరం**

**ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామాలలో పకడ్బందీగా పోలీస్ సిబ్బంది ఏర్పాటు**

**స్థానిక ఎస్ ఐ పి.నిరంజన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఆయా గ్రామస్తులు**

**పెద్దకడబూరు జూలై 6 (పల్లెసాక్షి ):** కర్బల అమరవీరుల సంస్మరణ దినం మొహర్రం సందర్భంగా పెద్దకడబూరు













మండల పరిధిలోని కంబలదిన్నె, జలవాడి,పీకల బెట్ట,చిన్న తుంబలం,హులికన్వి, బసలదొడ్డి,పెద్దకడబూరు, నౌలేకల్లు, గంగులపాడు దొడ్డిమేకల,ముచ్చిగిరి, తదితర గ్రామాలలో ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో మొహరం వేడుకలు జరిగాయి.ప్రత్యేకంగా పెద్దకడబూరు గ్రామంలో గుమిటీలయ్య పీర్ల దేవుళ్ళు ఆయా గ్రామాలలో భక్తుల ఇళ్లను సందర్శించి భక్తుల ద్వారా ప్రత్యేక పూజలు అందుకున్నారు. గుమిటీలయ్య మసీద్ వద్ద ఏర్పాటు చేసిన అగ్నిగుండంలో అశేష జన వాహిని మధ్య నడిచి ఆశ్చర్యం పరిచారని తెలిపారు."పీకలబెట్ట" గ్రామంలో వింత ఆచారం గురిచేస్తుంది తిక్కరప్ప తాత పీర్ల దేవుడు మహిమతో జుబేర్ తాత అగ్నిగుండంలో కూర్చుని కాల్చారని గ్రామస్తులు తెలిపారు.మా గ్రామంలో ప్రతి సంవత్సరం వింత ఆచారానికి గురి చేస్తుందని తెలిపారు.ఆయా గ్రామాలలో పీర్ల దేవుళ్ళు మసీదు వద్ద ఏర్పాటుచేసిన అగ్నిగుండాల్లో ప్రత్యేకంగా నడవడం జరుగుతుందని గ్రామస్తుల జరిపారు. సాయంత్రం 4:00 గంటలకు సమయమున మండలంలోని కొలువుదీరిన పీర్ల దేవుళ్ళు నిమజ్జనా కార్యక్రమానికి పురవీధుల గుండా ప్రజల మధ్య డప్పు వైద్యలతో ఊరేగి ప్రతి ఇంటికి అలాగే గ్రామానికి పంట పైరులకు రైతులకు సకాలంలో వర్షాలు కూరవాలని దీవెన ఇస్తూ నిమజ్జనా కార్యక్రమంలో భక్తుల పాలిట కొలిచే కొంగు బంగారం వంటి పిర్ల దేవుళ్ళను భక్తుల ద్వారా ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ మొహరం పండుగ వేడుకను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి అశేష జనం తరలి వచ్చారని ఆయా గ్రామ పెద్దలు తెలిపారు. **ఈ మొహరం పండుగ ప్రత్యేకత...**హాజరత్ ఇమామ్ హుసేన్



మరణానికి సానుభూతి తెలుపుతూ,అమర వీరుల త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ రక్తాన్ని చిందించారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరలు తెలియజేస్తూ అమరవీరుల యదార్థ గాధను వివరించారు. సత్యం,అసత్యం మధ్య పోరాటానికి ప్రతీకె మొహర్రం అని తెలిపారు.ఇస్లాం క్యాలెండర్ ను అనుసరించి తొలి మాసం అయిన మొహ ర్రం 40రోజుల పాటు సంతాప దినాలుగా పాటిస్తామని పేర్కొన్నారు.ముస్లింలకు మొహర్రం నెలతో నూతన సవంత్సరం ప్రారంభం అవుతుందని మొహర్రం నెల పదవ తేదిన చివరి ప్రవక్త అయిన మహమ్మద్ సల్లే ల్లాహువ అలైహివ సల్లెం చిన్న మనువడు అయిన హజరత్ ఇమామ్ హుసేన్ అతని 71మంది అనుచరులతో అప్పటి సీరియదేశపు నియంత యజీద్ బిన్ మావియ అతి క్రూరంగా మూడు రోజుల పాటు అన్న పానియాలు అందకుండా చేసి ఇరాక్ లోని కర్బాల అనే ప్రాంతంలో నిర్బందించి హత్య చేసినట్టు తెలిపారు.నెల సంతాపదినాలుగా పాటిస్తారని సత్యం.దర్మం సహనానికి ప్రతీక అయిన హాజరత్ ఇమామ్ హుసేన్ కు అధర్మం, క్రూరత్వం, అనైకిత నింపుకున్న యజీద్ కు మధ్య జరిగిన ఈ దారుణ ఘటనను స్మరిస్తూ అతని పరివారన్ని హత్య చేసిన తరువాత కుడా యజీద్ తన పైశాచికత్వాన్ని విడువ కుండా హాజరత్ ఇమామ్



హుసేన్ వారిని కుటుంబ సభ్యులను ఖైదు చేసాడని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి,సొసైటీ చైర్మన్ మీసేవ ఆంజనేయ,తలారి అంజి, డీలర్ హనుమంతు,డీలర్ మోత్ర రంగస్వామి,చిన్న తుంబలం గ్రామ అధ్యక్షులు వీరేష్ గౌడ్,డీలర్ నరసింహులు,డీలర్ నాగప్ప, తెలుగు వీరేష్,ఏక హనుమంతు,మాబ్ భాష, షేక్షావలి,చిన్న మొహిద్దిన్ భాష,మాలశివ,హులికన్వి గ్రామ సర్పంచ్ చిన్న మహదేవ్, డీలర్ తిమ్మప్ప,సత్య గౌడ్, నల్లరెడ్డి,పీకల బెట్ట,జుబేర్ తాత,గ్రామ సర్పంచ్ మూలింటి ముఖి రెడ్డి,తోవి ఈరన్న,హనుమంతు,వైస్ సర్పంచ్ నాగరాజ్,నౌలేకల్ గ్రామ సర్పంచ్ పల్లవి నరేష్ గౌడ్,తిక్కన తాత,ముచ్చిగిరి, గ్రామ సర్పంచ్ హనుమంతు, నాగప్ప,తిక్కన్న,డీలర్ వెంకటేశు లు,గౌడ్,ఫీల్డ్ అసిస్టెంట్ దస్తగిరి,దొడ్డిమేకల గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్, ఆయా గ్రామాల ముస్లిం సోదరులు, గ్రామ పెద్దలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మెగా పేరెంట్..టీచర్స్ మీట్..

**ఎంఈఓ-2 బాలసుందరావు**

**బెల్లంకొండ జులై 7,పల్లె సాక్షి,** ప్రభుత్వ పాఠశాలలో ఈ నెల 10న తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో నిర్వహించనున్న సమావేశాన్ని విజయవంతం చేయాలని విద్యాశాఖ అధికారి -2 బాలసుందర్రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు జూనియర్ కళాశాల ప్రవేట్ పాఠశాలలో ఈనెల 10న మెగా పేరెంట్స్ అండ్



టీచర్స్ మీటింగ్ కార్యక్రమం ప్రతి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు చొరవ తీసుకొని శత శాతం విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యేటట్లు చూసి జయప్రదం చేయాలని కోరారు.

EDITED&PUBLISHED AND OWNED BY EDITOR:V.LINGAMURTHY. PUBLISHED AT DOOR NO:4/83,BC COLONY, KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, PINCODE:518360.MURTHY OFFSET PRINTERS D.NO:4/83,KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, CONTACT NO:9000367833.RNI,APTEL/2022/82037 E-MAIL ID:pallesakshi2022@gmail.com